

అప్పులు, నేరాల్లో ఏపీ ముందంజ : పేర్ని నాని

# అఖండ భూమి

AKANDA BHOOMI TELUGU DAILY

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక



ప్రధాని మోదీకి రాయల్ ఆర్డర్ ఆఫ్ పోలార్ స్టార్

పచురణ: కర్నూలు,ఆంధ్రప్రదేశ్ సంపుటి : 04 సంచిక : 81 ఎడిటర్ : ఎం ఈశ్వరయ్య పేజిలు : 08, సోమవారం 18-05-2026 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,


## ఆ ఒప్పందం జరిగితేనే భారత్‌తో బంధం

బంగ్లాదేశ్ కొత్త మెలిక!

- గంగా నది ఒప్పందంపైనే ఇరుదేశాల బంధమన్న బంగ్లా
- డిసెంబర్‌లో ముగియనున్న పాత ఒప్పందం గడువు
- పద్మా నదిపై బంగ్లాదేశ్ మెగా ప్రాజెక్టు
- తీస్తా వివాదంపై మమతా బెనర్జీపై విమర్శలు



భారత్‌తో సంబంధాలు కొనసాగడం గంగా నది నీటి పంపకాల ఒప్పందంపైనే ఆధారపడి ఉంటుందంటూ బంగ్లాదేశ్ కొత్త మెలిక పెట్టింది. ఈ మేరకు బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్‌పీ) శనివారం ఒక ప్రకటన విడుదల - మిగతా 2 లో

## ఏడు నిమిషాల్లో పనిచేసే క్యాన్సర్ ఇంజెక్షన్

- ఒక్క డోస్ ధర రూ.3.7 లక్షలు
- ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగులకు ఉపయోగం
- క్యాన్సర్ కణాలను గుర్తించి నయం
- ప్రభుత్వ పథకాల ద్వారా రీయింబర్స్‌మెంట్



భారతదేశంలో క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక ముందడుగు పడింది. ఊపిరితిత్తుల క్యాన్సర్ రోగుల కోసం కేవలం ఏడు నిమిషాల్లో పనిచేసే సరికొత్త ఇంజెక్షన్ అందుబాటులోకి వచ్చింది. రోచ్ ఫార్మా ఇండియా సంస్థ 'టెసెంట్రిక్' పేరుతో ఈ ఇమ్యునోథెరపీ మందును మార్కెట్‌లోకి విడుదల - మిగతా 2 లో

## బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్



- బండి సంజయ్ కేంద్ర మంత్రి పదవిలో కొనసాగడం దేశానికే అవమానం
- పోక్సో కేసులో బండి సంజయ్ కుమారుడు అరెస్ట్
- ఈ నేపథ్యంలోనే కేటీఆర్ విమర్శలు
- నిందితుణ్ని 9 రోజులు కేంద్ర మంత్రే దాచారని ఆరోపణ

కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్‌ను కేంద్ర మంత్రివర్గం నుంచి వెంటనే బర్తరఫ్ - మిగతా 2 లో

## బండి భగీరథ్ అరెస్ట్

కేంద్రానికి సంబంధం లేదు: కిషన్ రెడ్డి



- పోక్సో కేసులో బండి భగీరథ్ అరెస్ట్
- ఇప్పటికే సరెండర్ అయ్యాడన్న కిషన్ రెడ్డి
- ఇక చర్చించాల్సిన అవసరం లేదని వెల్లడి
- రాష్ట్ర పోలీసులే చూసుకుంటారని స్పష్టీకరణ

కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్ పోక్సో కేసులో అరెస్ట్ - మిగతా 2 లో

# తెలంగాణలో కరెంటు బిల్లుల షాక్

### రెడీగా ఛార్జీలు పెంచే ప్లాన్..!

తెలంగాణ విద్యుత్ నియంత్రణ కమిషన్ (౧+జు=జ) విద్యుత్ చార్జీల విధానంలో మార్పులు తేవడానికీ రెడీ అవుతోంది. టారిఫ్‌ల విషయంలో కొన్ని సర్దుబాట్లు చేస్తూ.. డ్రాఫ్ట్ రెడీ చేసింది. అందులో ఛార్జీలు పెంచేలా ప్రతిపాదన ఉంది. ఈ మార్పులు అమలైతే.. డిస్కంలకు కొంత మనీ పెరుగుతుంది. కానీ సామాన్య ప్రజలపై భారం పడుతుంది. అందువల్ల ఛార్జీలు పెంచడానికి వీల్లేదని ప్రజా సంఘాలు కోరుతున్నాయి.

TGERC ఏమంటోందంటే.. కరెంటు ఉత్పత్తి, సప్లైకి అవుతున్న ఖర్చుకి సరిపడా ఆదాయం రావట్లేదని అంటోంది. దీని వల్ల డిస్కంలపై ఖర్చుల భారం పెరుగుతోందని వివరిస్తోంది. అందువల్ల ఛార్జీలు పెంచడమే మంచిదంటూ.. డ్రాఫ్టును రెడీ చేసి మే 16న ప్రభుత్వానికి ఇచ్చింది.



2లో

## భారత్ చేతిలో కిల్లర్ మిస్సైల్



- చైనా నౌక ఫ్యుజియాన్ ను నిమిషాల్లో ధ్వంసం చేయగలదు!
- భారత్ అమ్ములపొదిలో 'ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కిల్లర్' క్షిపణి
- గంటకు 12,000 కిలోమీటర్ల వేగం, 1,500 కిలోమీటర్ల దాడి పరిధి
- చైనాకు చెందిన అత్యాధునిక ఫుజియన్ క్యారియర్‌ను సైతం ధ్వంసం చేయగల సామర్థ్యం
- డీఆర్‌డీఓ అభివృద్ధి.. త్వరలో నౌకాదళంతో యూజర్ ట్రయల్స్ ప్రారంభం
- హిందూ మహాసముద్రంలో గణనీయంగా పెరగనున్న భారత సైనిక శక్తి

రక్షణ రంగంలో స్వయం సమృద్ధి దిశగా భారత్ మరో భారీ ముందడుగు వేసింది. - మిగతా 2 లో

## భారత్‌కు తిరిగి వస్తున్న చోళుల కాలం నాటి రాగి ఫలకాలు

- "ఇది ప్రతి భారతీయుడికి ఆనంద క్షణం":మోదీ
- 11వ శతాబ్ది నాటి చోళుల రాగి ఫలకాలు భారత్‌కు రాక
- నెదర్లాండ్స్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ
- రాజరాజ చోళుడు, రాజేంద్ర చోళుడి కాలం నాటివిగా గుర్తింపు
- ఇది ప్రతి భారతీయుడికి ఆనంద క్షణమన్న ప్రధాని మోదీ
- 1862 నుంచి లైడెన్ యూనివర్సిటీ వద్ద ఉన్న ఫలకాలు

భారత చారిత్రక, సాంస్కృతిక వారసత్వానికి సంబంధించి కీలక పరిణామం



చోటుచేసుకుంది. 11వ శతాబ్దానికి చెందిన చోళుల కాలం నాటి అమూల్యమైన రాగి ఫలకాలు నెదర్లాండ్స్ నుంచి తిరిగి స్వదేశానికి రానున్నాయి. నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో నిన్న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ ఫలకాలను భారత్‌కు అప్పగించారు. ఈ కార్యక్రమానికి భారత ప్రధాని నరేంద్ర మోదీ, డచ్ ప్రధాని రాబ్ జెట్టెన్ హాజరయ్యారు. ఈ రాగి ఫలకాల సెట్‌లో 21 పెద్దవి, 3 చిన్న ఫలకాలు ఉన్నాయి. వీటిపై సంస్కృతం, తమిళ భాషల్లో శాసనాలు ఉన్నాయి. తన తండ్రి రాజరాజ చోళుడు ఇచ్చిన వాగ్దానాన్ని కుమారుడైన రాజేంద్ర చోళుడు అధికారికంగా నెరవేర్చిన చారిత్రక ఘట్టాన్ని ఇవి వివరిస్తాయి. నాగపట్నంలోని బౌద్ధ విహారానికి అనైమంగళం గ్రామ ఆదాయాన్ని కేటాయించినట్లు - మిగతా 2 లో

## యుద్ధ నష్టపరిహారం ఇవ్వబోమని స్పష్టం



2లో

- శాంతి చర్చలు.. ఇరాన్ ముందు అమెరికా ఐదు కఠిన షరతులు
- 400కిలోల యురేనియం ఇవ్వాలని డిమాండ్
- స్తంభించిన నిధుల విడుదలకు నిరాకరణ
- ఇరాన్ సైతం ఐదు షరతులు
- పరిహారం ఇవ్వాల్సిందేనని పట్టు

ఇరాన్‌తో జరుగుతున్న శాంతి చర్చల్లో అమెరికా ఐదు కఠిన షరతులు విధించింది. ఇప్పటి వరకు ఇరాన్‌కు జరిగిన నష్టాలకు ఎలాంటి పరిహారం చెల్లించే ప్రసక్తి లేదని

## దేశం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్



- మిస్టర్ మోదీ... దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది... బదులివ్వండి: రాహుల్ గాంధీ
- నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని మోదీని టార్గెట్ చేసిన రాహుల్ గాంధీ
- 2024, 2026 సంవత్సరాలను పోలుస్తూ ప్రభుత్వ వైఖరిపై వ్యంగ్యాస్త్రాలు
- పదేపదే విఫలమవుతున్న విద్యామంత్రిని ఎందుకు తొలగించడం లేదని ప్రశ్న
- 'పరీక్షా పే చర్చ'పై ప్రధాని మోదీ మౌనాన్ని ప్రశ్నించిన ప్రతిపక్ష నేత

నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ - మిగతా 2 లో

## నరసరావుపేట డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని



- డీఎస్పీ కార్యాలయానికి వెళ్లి పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజిని
- అట్రాసిటీ కేసులో హైకోర్టు షరతులతో కూడిన ఆదేశం
- విదేశాలకు వెళ్లకుండా పాస్‌పోర్ట్ స్వాధీనం చేసుకున్న పోలీసులు
- ఇప్పటికే ఏసీబీ కేసుతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి

మాజీ మంత్రి, వైసీపీ నేత విడదల రజిని తన పాస్‌పోర్ట్‌ను నరసరావుపేట డీఎస్పీ - మిగతా 2 లో

## వితంతువులకు శుభవార్త

ఏపీలో జూన్ 12 నుంచి కొత్త పింఛన్లు



- ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు
- కీలక నిర్ణయం తీసుకున్న చంద్రబాబు సర్కారు
- వితంతువులకు కొత్తగా పెన్షన్లు
- త్వరలోనే ఆన్ లైన్ లో పేర్లు నమోదుకు అవకాశం

రాష్ట్రంలోని వితంతువులకు ఏపీలోని కూటమి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా జూన్ 12వ తేదీ - మిగతా 2 లో

# ఆక్వా, పొగాకు రైతుల కోసం

- కేంద్రానికి చంద్రబాబు లేఖలు
- ఆక్వా, పొగాకు రైతుల సమస్యలపై కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖలు
- రొయ్యల మేత ధరల పెరుగుదలపై జోక్యం చేసుకోవాలని వినతి
- సిగరెట్లపై పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని అభ్యర్థన
- మేత ధరల నియంత్రణకు నెలవారీ విధానంపై రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు
- రైతుల ప్రయోజనాల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి



2లో

ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా, పొగాకు రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సమస్యలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టి సారించారు. వారిని ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి

## బాధిత కుటుంబాన్ని బెదిరించారన్న కేటీఆర్

మొదటిపేజీ తరువాయి - చేయాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. ఎల్బీనగర్‌లో నిర్వహించిన 'నా బూత్- నా భవిష్యత్తు' కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బండి సంజయ్ కుమారుడు భగీరథ్ పోక్సో కేసులో అరెస్టైన నేపథ్యంలో ఆయన ఈ విమర్శలు చేశారు. రాష్ట్రంలో ఒక బాలికకు తీవ్ర అన్యాయం జరిగితే ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోకుండా మిన్నకుండిపోయిందని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు కలిసి బాధితురాలికి అన్యాయం చేయాలని చూశాయని విమర్శించారు. కానీ ఆ బాలికకు న్యాయం జరిగేలా బీఆర్ఎస్ పార్టీ మాత్రమే పోరాడిందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా తెలంగాణలో శాంతిభద్రతలు పూర్తిగా దిగజారాయని ఆరోపించారు. ప్రధాని మోదీ చెబుతున్న 'బేటీ పడావో.. బేటీ బచావో' నినాదం కేవలం మాటలకే పరిమితమైందని విమర్శించారు. దేశ చరిత్రలో బహుశా మొదటిసారి ఓ కేంద్రమంత్రి కుమారుడిపై లుకౌట్ సర్క్యులర్ ఇచ్చే పరిస్థితి వచ్చిందని కేటీఆర్ అన్నారు. బండి సంజయ్‌ను మంత్రి పదవి నుంచి తొలగించకపోతే ఈ కేసులో విచారణ సరిగా జరగదని అనుమానం వ్యక్తం చేశారు. తప్పు చేసిన వ్యక్తిని దాదాపు 9 రోజుల పాటు దాచిపెట్టింది కేంద్రమంత్రేనని ఆరోపించారు. బాధితురాలి తల్లిదండ్రులను భయభ్రాంతులకు గురి చేసి కేసును నీరుగార్చాలని చూశారన్నారు. ఇలాంటి వ్యక్తులు ఉన్నతమైన పదవుల్లో కొనసాగడం తెలంగాణ రాష్ట్రానికే గాక దేశానికే అవమానమని మండిపడ్డారు.

## నరసరావుపేట డీఎస్పీకి తన పాస్‌పోర్ట్ అప్పగించిన విడదల రజని

మొదటిపేజీ తరువాయి - కార్యాలయంలో అప్పగించారు. తనపై నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టు విధించిన షరతుల మేరకు ఆమె ఈ చర్య తీసుకున్నారు. ఆదివారం నాడు ఆమె డీఎస్పీ కార్యాలయానికి వచ్చి పాస్‌పోర్ట్‌ను పోలీసులకు అందజేశారు. వివరాల్లోకి వెళితే, చిలకలూరిపేటకు చెందిన టీడీపీ నేత పిల్లి కోటి ఇచ్చిన ఫిర్యాదు మేరకు యడ్లపాడు పోలీసులు విడదల రజిని, ఆమె అనుచరులపై అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ఈ కేసులో అరెస్టు కాకుండా ఉండేందుకు రజిని హైకోర్టును ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం, ఆమె విదేశాలకు వెళ్లకుండా పాస్‌పోర్ట్‌ను తక్షణం పోలీసులకు అప్పగించాలని షరతులతో కూడిన ఆదేశాలు జారీ చేసింది. కోర్టు ఆదేశాలను పాటిస్తూ, విడదల రజిని తన న్యాయవాదులతో కలిసి నరసరావుపేట డీఎస్పీ హనుమంతరావును కలిశారు. పాస్‌పోర్ట్‌ను ఆయనకు అందజేసి, సంబంధిత రిజిస్టర్‌లో సంతకం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ఆమె వాంగ్మూలాన్ని నమోదు చేసుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా డీఎస్పీ కార్యాలయం వద్ద భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. 2024 ఎన్నికల్లో ఓటమి తర్వాత విడదల రజిని వరుస కేసులతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు స్టోన్ క్రషర్ యాజమాన్యాన్ని బెదిరించి రూ. 2.20 కోట్లు వసూలు చేశారన్న ఆరోపణలపై ఏసీబీ ఇప్పటికే కేసు నమోదు చేసింది. ఈ కేసులో ఆమె మరిది విడదల గోపిని అధికారులు అరెస్టు కూడా చేశారు.

## బండి భగీరథ్ అరెస్ట్

మొదటిపేజీ తరువాయి - కావడంపై బీజేపీ సీనియర్ నేత, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి స్పందించారు. భగీరథ్ ఇప్పటికే సరెండర్ అయ్యాడని గుర్తుచేశారు. ఇక దానిపై చర్చించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఈ కేసుతో కేంద్ర ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని స్పష్టం చేశారు. పూర్తిగా రాష్ట్ర పోలీసులే ఈ వ్యవహారాన్ని చూసుకుంటారని వివరించారు. హైదరాబాద్‌లోని పార్టీ కార్యాలయంలో ఆయన ఆదివారం మీడియాతో మాట్లాడారు.

**ప్రతిపైసా కేంద్రానిదే**

మరోవైపు ధాన్యం సేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లకు ప్రతిపైసా కేంద్రమే ఇస్తోందని వెల్లడించారు. అయినా రైతుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు కొనడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా సన్న వడ్లకు రాష్ట్రం బోనస్ ఇవ్వడం లేదని ఆరోపించారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యంపై రైతులు నిరసన వ్యక్తం చేస్తున్నారని.. వారికి రాష్ట్ర ప్రభుత్వమే సమాధానం చెప్పాలన్నారు. మంత్రులు స్వయంగా వెళ్లి క్షేత్రస్థాయిలో కొనుగోళ్లను పర్యవేక్షించాలని సూచించారు.

## దేశం అడుగుతున్న ప్రశ్నలకు సమాధానం చెప్పాలని డిమాండ్

మొదటిపేజీ తరువాయి - ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 2024, 2026 సంవత్సరాల పరిస్థితులను పోలుస్తూ ప్రభుత్వ వైఖరిపై ఆయన వ్యంగ్యాస్త్రాలు సంధించారు. పదేపదే పేపర్ లీక్‌లు జరుగుతున్నా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవడంలో విఫలమవుతోందని ఆరోపించారు.

ఈ సందర్భంగా రాహుల్ తన వ్యాఖ్యలలో...

నీట్ 2024: పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు కాలేదు. మంత్రి రాజీనామా చేయలేదు. సీబీఐ విచారణ, ఒక కమిటీ ఏర్పాటయ్యాయి.

నీట్ 2026: పేపర్ లీక్ అయింది. పరీక్ష రద్దు అయింది. కానీ మంత్రి మాత్రం ఇప్పటిదాకా రాజీనామా చేయలేదు. మళ్లీ సీబీఐ విచారణ, మరో కమిటీ ఏర్పాటవుతుంది" అంటూ ఎద్దేవా చేశారు.

ఈ నేపథ్యంలో ప్రధాని మోదీకి దేశం తరఫున కొన్ని ప్రశ్నలు సంధిస్తున్నానని రాహుల్ పేర్కొన్నారు. "మిస్టర్ మోదీ, దేశం మిమ్మల్ని కొన్ని ప్రశ్నలు అడుగుతోంది. వాటికి సమాధానం చెప్పండి!" అంటూ మూడు సూటి ప్రశ్నలను లేవనెత్తారు.

1. పదేపదే పేపర్ లీక్‌లు ఎందుకు జరుగుతున్నాయి?
2. ఈ "పరీక్షా పే చర్చ" (పేపర్ లీక్‌లపై చర్చ) విషయంలో మీరెందుకు మౌనంగా ఉంటున్నారు?
3. పదేపదే విఫలమవుతున్న విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను ఎందుకు పదవి నుంచి తొలగించడం లేదు?

ఈ ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెప్పాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. వరుస పేపర్ లీక్‌ల పట్ల కేంద్ర ప్రభుత్వ ఉదాసీన వైఖరి తగదంటూ ఆయన హితవు పలికారు.

## ఆ ఒప్పందం జరిగితేనే భారత్‌తో బంధం



మొదటిపేజీ తరువాయి - చేసింది. తమ ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా కొత్త ఒప్పందం కోసం చర్చలు జరపాలని భారత్‌ను డిమాండ్ చేసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఇండో-బంగ్లాదేశ్ గంగా నది నీటి ఒప్పందం 1996లో జరిగింది. అప్పటి ప్రధాని షేక్ హసీనా హయాంలో కుదిరిన ఈ డీల్ ఈ ఏడాది డిసెంబర్‌తో ముగియనుంది. కొత్త ఒప్పందం కుదిరే వరకు పాత ఏర్పాట్లే కొనసాగాలని బంగ్లాదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి మీర్జా ఫక్రుల్ ఇస్లాం ఆలంగీర్ పేర్కొన్నారు. భవిష్యత్తులో జరిగే నీటి ఒప్పందాలకు కాల పరిమితి ఉండొద్దని ఆలంగీర్ షరతు విధించారు. గంగా నదిని బంగ్లాదేశ్‌లో పద్మా నదిగా పిలుస్తారు. అక్కడి వ్యవసాయం, పర్యావరణం, తాగునీటి వ్యవస్థలకు ఈ నది ఎంతో కీలకం. బంగ్లాదేశ్‌లోని మూడో వంతు జనాభా జీవనోపాధి కోసం ఈ నదిపైనే ఆధారపడుతున్నారు. ఫరక్కా బ్యారేజ్ వల్ల తమకు ఎండాకాలంలో నీటి ప్రవాహం తగ్గిపోతోందని బంగ్లాదేశ్ తెలిపింది. దీనివల్ల నదుల్లో ఉప్పునీరు చేరి పంటలు దెబ్బతింటున్నాయని వాదిస్తోంది. మరోవైపు కోల్‌కతా పోర్టు రక్షణ కోసమే ఫరక్కా బ్యారేజ్ నిర్మించినట్లు భారత్ మొదటి నుంచి చెప్తోంది. ఈ ఇబ్బందులను అధిగమించే పేరిట బంగ్లాదేశ్ పద్మా నదిపై ఓ మెగా బ్యారేజ్ ప్రాజెక్టుకు ఆమోదం తెలిపింది. ఇది 2033 నాటికి పూర్తి చేయాలని ప్రధాని తారిఖ్ రెహమాన్ నేతృత్వంలోని కమిటీ నిర్ణయించింది. ఈ బ్యారేజ్ నిర్మాణంపై భారత్‌తో సంప్రదింపులు జరపాల్సిన అవసరం లేదని బంగ్లాదేశ్ ఏకపక్షంగా నిర్ణయించింది. మరోవైపు తీస్తా నది నీటి ఒప్పందంపై పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీరును కూడా బీఎన్‌పీ నేతలు ఇటీవల విమర్శించారు. పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడంపై వారు హర్షం వ్యక్తం చేశారు. సువేందు అధికారి నాయకత్వంలో చర్చలు మళ్లీ మొదలవుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. నీటి సమస్యల పరిష్కారానికి ఇప్పటికే ఇరు దేశాల మధ్య ప్రత్యేక వేదికలు ఉన్నాయని భారత్ ప్రకటించింది. రెండు దేశాల మధ్య ప్రవహించే 54 నదులపై క్రమబద్ధంగా చర్చలు జరుగుతున్నాయని విదేశాంగ శాఖ తెలిపింది. ఇరు దేశాల ప్రతినిధులు నిరంతరం సమావేశమవుతూనే ఉన్నారని స్పష్టం చేసింది.

# భారత్ చేతిలో కిల్లర్ మిస్సైల్

శత్రు దేశాల భారీ యుద్ధ నౌకలను, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్లను సైతం సముద్రంలోనే జలసమాధి చేయగల అత్యంత శక్తివంతమైన హైపర్‌సోనిక్ క్షిపణిని అభివృద్ధి చేసింది. దీనిని 'ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ కిల్లర్'గా అభివర్ణిస్తున్నారు. హిందూ మహాసముద్రంలో చైనా కదలికలకు చెక్ పెట్టేలా దీనిని రూపొందించడం విశేషం. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) ఈ లాంగ్ రేంజ్ యాంటీ-షిప్ హైపర్‌సోనిక్ మిస్సైల్ (ఎల్ఆర్-ఏఎస్ హెచ్ఎం)ను దేశీయంగా అభివృద్ధి చేసింది. ఇది సుమారు 1,500 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. గంటకు దాదాపు 12,000 కిలోమీటర్ల (మాక్ 8 నుంచి 10) అసాధారణ వేగంతో ప్రయాణించడం దీని అతిపెద్ద బలం. ఈ వేగం కారణంగా శత్రువుల ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థలు దీనిని గుర్తించి అడ్డుకోవడం దాదాపు అసాధ్యం. ఒక వేళ రాడార్ పై కనిపించినా, శత్రు దేశాలు స్పందించేలోపే లక్ష్యాన్ని ఛేదించగల సామర్థ్యం ఆ మిస్సైల్ సొంతం. ఇది 1500 కిలోమీటర్ల దూరాన్ని కేవలం 7 నిమిషాల 30 సెకన్లలోనే చేరుకుంటుంది అంటే దీని సత్తా ఏంటో అర్థమవుతుంది. చైనా నిర్మించిన అత్యాధునిక 'ఫ్యుజియాన్' విమాన వాహక నౌకను కూడా ఇది నిమిషాల్లో ధ్వంసం చేయగలదని నిపుణులు అంచనా వేస్తున్నారు.

ప్రస్తుతం ఈ క్షిపణి, భారత నౌకాదళంతో యూజర్ ట్రయల్స్‌కు సిద్ధమవుతోంది. ఇటీవల ఒడిశా తీరంలో జరిపిన పరీక్షలు విజయవంతమయ్యాయి. 2027-28 మధ్యలో తుది ట్రయల్స్ ప్రారంభించి, 2029-30 నాటికి పూర్తిస్థాయిలో నౌకాదళంలోకి ప్రవేశపెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యంలో భాగంగా రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టు ఓ కీలక మైలురాయిగా నిలవనుంది. ఈ క్షిపణి వ్యవస్థ అందుబాటులోకి వస్తే హిందూ మహాసముద్రంలో భారత భద్రతా సామర్థ్యం, నిరోధక శక్తి కొత్త శిఖరాలకు చేరుకుంటాయి. సముద్ర తీర ప్రాంత రక్షణ మరింత పటిష్ఠం కానుంది.

## భారత్‌కు తిరిగి వస్తున్న చోళుల కాలం నాటి రాగి ఫలకాలు

మొదటిపేజీ తరువాయి - ఈ ఫలకాలలో పొందుపరిచారు. చోళుల వైభవాన్ని, పరిపాలనా దక్షతను ఈ శాసనాలు తెలియజేస్తాయి. దాదాపు 1862 నుంచి ఈ ఫలకాలు నెదర్లాండ్స్‌లోని లైడెన్ యూనివర్సిటీ ఆధీనంలో ఉన్నాయి. వలస పాలన కాలంలో వీటిని అక్రమంగా తరలించారని నిర్ధారించిన డచ్ కమిటీ సిఫారసుల మేరకు, భారత ప్రభుత్వం చేసిన అభ్యర్థనతో వీటిని తిరిగి అప్పగించడానికి నెదర్లాండ్స్ ప్రభుత్వం అంగీకరించింది. ఈ పరిణామంపై ప్రధాని నరేంద్ర మోదీ ఎక్స్ వేదికగా స్పందించారు. "ఇది ప్రతి భారతీయుడికి ఆనంద క్షణం" అని పేర్కొన్నారు. చోళుల గొప్పతనాన్ని, వారి సంస్కృతిని, సముద్ర వాణిజ్య నైపుణ్యాన్ని భారత్ ఎంతో గర్వంగా స్మరించుకుంటుందని తెలిపారు. ఈ ఫలకాలను ఇన్నాళ్లు భద్రపరిచిన లైడెన్ యూనివర్సిటీకి, నెదర్లాండ్స్ ప్రభుత్వానికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే ఈ ఫలకాలను అధికారికంగా భారత్‌కు తరలించనున్నారు.

## వితంతువులకు శుభవార్త



మొదటిపేజీ తరువాయి - తేదీ నుంచి కొత్తగా పింఛన్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. శ్రీకాకుళం జిల్లా నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ప్రజాదర్బార్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, అర్హులైన లబ్ధిదారులు త్వరలోనే ఆన్‌లైన్‌లో తమ పేర్లను నమోదు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తామని తెలిపారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన అనంతరం ఆయన అధికారులతో మాట్లాడారు. గత ప్రభుత్వ వైఫల్యాల వల్ల అనేక రెవెన్యూ సమస్యలు పేరుకుపోయాయని, వాటిని పరిష్కరించేందుకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## ఏడు నిమిషాల్లో పనిచేసే క్యాన్సర్ ఇంజెక్షన్

మొదటిపేజీ తరువాయి - చేసింది. గతంలో ఐవీ ఇన్‌ఫ్యూజన్ ద్వారా ఆసుపత్రిలో గంటల కొద్దీ సమయం తీసుకునే ఈ ప్రక్రియ ఇప్పుడు చర్మం కింది భాగంలో ఇచ్చే ఇంజెక్షన్ ద్వారా కేవలం ఏడు నిమిషాల్లోనే పూర్తవుతుంది. భారతదేశంలో అత్యధికంగా కనిపించే 'నాన్-స్మాల్ సెల్ లంగ్ క్యాన్సర్' (ఎన్ఎస్‌సీఎల్‌సీ) బాధితుల కోసం ఈ చికిత్సను రూపొందించారు. దీనివల్ల రోగులకు ఆసుపత్రిలో వేచి ఉండే సమయం, మానసిక ఒత్తిడి తగ్గుతాయి. ఈ కొత్త పద్ధతి రోగులకు ఎంతో సౌకర్యంగా ఉన్నప్పటికీ, ధర మాత్రం సామాన్యులకు పెనుభారంగా మారింది. ఈ ఇంజెక్షన్ ఒక్క డోస్ ధర దాదాపు రూ.3.7 లక్షలు. క్యాన్సర్ నయం కావడానికి రోగులు సాధారణంగా ఆరు డోసుల వరకు తీసుకోవాల్సి ఉంటుందని వైద్యులు చెబుతున్నారు. కీమోథెరపీలా కాకుండా ఇమ్యునోథెరపీ శరీరంలోని రోగనిరోధక వ్యవస్థను బలోపేతం చేసి క్యాన్సర్ కణాలపై పోరాడేలా చేస్తుంది. ఈ ఇంజెక్షన్‌లోని 'అటెజోలిజుమాబ్' అనే మందు క్యాన్సర్ కణాల్లో ఉండే పీడీ-ఎల్1 ప్రొటీన్‌ను అడ్డుకుంటుంది. ఇది బ్లాక్ అవడం వల్ల శరీరంలోని రోగనిరోధక కణాలు క్యాన్సర్ సెల్స్‌ను సులభంగా గుర్తించి నాశనం చేస్తాయి. ఈ మందుల తయారీలో వాడే అధునాతన సాంకేతికత, లోతైన పరిశోధనల వల్లే ధరలు ఎక్కువగా ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. రోగులపై ఆర్థిక భారాన్ని తగ్గించడానికి రోచ్ సంస్థ 'బ్లూ ట్రీ' అనే సహాయక కార్యక్రమాన్ని ప్రారంభించింది. కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) కింద కూడా ఈ చికిత్సకు రీయింబర్స్‌మెంట్ సదుపాయాన్ని కల్పించారు.

## తెలంగాణలో కరెంటు బిల్లుల షాక్..

మొదటిపేజీ తరువాయి - **ముఖ్య ప్రతిపాదనలు:** డ్రాఫ్ట్ అమల్లోకి వస్తే.. యూనిట్‌కి గరిష్టంగా 30 పైసల వరకు ఛీజూ చార్జీ విధిస్తారు. అంటే.. ఒక కుటుంబం 100 యూనిట్ల కరెంటును వాడితే.. వారికి అదనంగా రూ.30 ఛార్జీ పడుతుంది. అలా 500 యూనిట్లు వాడే వారికి అదనంగా రూ.150లు ఛార్జీ పడుతుంది. అంతేకాదు.. ఈ ఛార్జీలు ఎప్పుడూ ఒకేలా ఉండవు. నెలవారీ విద్యుత్ ఖర్చుల్ని లెక్కలోకి తీసుకొని.. అందుకు తగినట్లుగా ఛార్జీలను వేస్తారు. దీనివల్ల డిస్కంలకు భారీగా మనీ వస్తుంది. కానీ ప్రజలకు ఇది అదనపు భారం అవుతుంది. ఇదేమీ కొత్త విధానం కాదు. ఫ్యూయల్ అడ్జస్ట్‌మెంట్ మెకానిజం అనేది చాలా రాష్ట్రాల్లో అమల్లో ఉంది. తెలంగాణలోనూ ఉండాలి అని అధికారులు కోరుతున్నారు. ఈ డ్రాఫ్టులో రైతులకు మాత్రం మినహాయింపు ఉంది. వారిపై ఛీజూ ఛార్జీలు విధించకూడదని డ్రాఫ్టులో నిర్ణయించారు. ఐతే.. ఆ భారాన్ని భరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వం డిస్కంలకు డబ్బు చెల్లించాల్సి ఉంటుంది.

## యుద్ధ నష్టపరిహారం ఇవ్వబోమని స్పష్టం

మొదటిపేజీ తరువాయి - తేల్చి చెప్పింది. ఈ మేరకు ఇరాన్‌కు చెందిన ఫార్స్ న్యూస్ ఏజెన్సీ ఓ నివేదికను విడుదల చేసింది. ఇరాన్ తన వద్ద ఉన్న 400 కిలోల శుద్ధిచేసిన యురేనియంను తమకు అప్పగించాలని అమెరికా డిమాండ్ చేసింది. అలాగే ఇరాన్‌లోని అణు కేంద్రాల్లో కేవలం ఒక్కదానికి మాత్రమే అనుమతి ఇస్తామని పేర్కొంది. విదేశాల్లో స్తంభించిపోయిన ఇరాన్ ఆస్తుల్లో కనీసం 25 శాతాన్ని కూడా విడుదల చేయబోమని తెలిపింది. వివిధ ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణల ముగింపు ఈ చర్చల పురోగతిపైనే ఆధారపడి ఉంటుందని అమెరికా లింక్ పెట్టింది. ఈ ఐదు షరతులకు ఇరాన్ అంగీకరించినా అమెరికా, ఇజ్రాయెల్ నుంచి ముప్పు అలాగే కొనసాగుతుందని వైనెట్ న్యూస్ అభిప్రాయపడింది. మరోవైపు ఇరాన్ కూడా చర్చల కోసం ఐదు షరతులను విధించింది. ముఖ్యంగా లెబనాన్‌లో ఘర్షణలు ఆపాలని, తమపై ఆంక్షలు ఎత్తివేయాలని, స్తంభించిన నిధులను విడుదల చేయాలని కోరింది. యుద్ధ నష్టపరిహారంతో పాటు హర్మూజ్ జలసంధిపై తమ సార్వభౌమాధికారాన్ని గుర్తించాలని డిమాండ్ చేసింది.

# ఆక్వా, పొగాకు రైతుల కోసం...

మొదటిపేజీ తరువాయి - వేర్వేరుగా లేఖలు రాశారు. రొయ్యల మేత ధరల పెరుగుదల, పొగాకుపై అధిక పన్నుల భారం వంటి కీలక అంశాలపై తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**ఆక్వా రైతులకు ఊరట కల్పించండి..**

రాష్ట్రంలో రొయ్యల మేత ధరలు విపరీతంగా పెరగడంపై ఆక్వా రైతులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు లేఖ రాశారు. 2026 జనవరి నుంచి మే మధ్య కాలంలో సోయా, ఫిష్ మీల్ వంటి ముడిసరుకుల ధరలు 20 శాతానికి పైగా పెరిగాయని, దీంతో మేత తయారీ ఖర్చు కిలోకు రూ.31కి పైగా పెరిగిందని లేఖలో ప్రస్తావించారు. ముడిసరుకుల ధరలు తగ్గినప్పుడు రైతులకు ప్రయోజనం బదిలీ చేయని కంపెనీలు, ఇప్పుడు భారాన్ని మోపడం సరికాదని రైతులు వాదిస్తున్నారని తెలిపారు.

ఈ నేపథ్యంలో ఫిష్ మీల్ ఎగుమతులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, సోయా దిగుమతులపై ఆంక్షలు సడలించాలని కేంద్రాన్ని కోరారు. మరోవైపు, పౌల్ట్రీ తరహాలో ముడిసరుకుల ధరల ఆధారంగా మేత ధరలను ప్రతి నెలా సమీక్షించే విధానాన్ని తీసుకురావాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తోంది.

**పొగాకు రైతులను ఆదుకోండి..**

ఇదే సమయంలో, ఎఫ్‌సీవీ పొగాకు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపైనా సీఎం దృష్టి సారించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, వాణిజ్య శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు వేర్వేరు లేఖలు రాశారు.

సిగరెట్లపై జీఎస్టీ, ఎక్సైజ్ డ్యూటీని భారీగా పెంచడం వల్ల కొనుగోళ్లు మందగించాయని, రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వివరించారు. గతేడాది వేలంలో కిలోకు రూ.280 ఉన్న ప్రారంభ ధర, ఈ ఏడాది రూ.250కి పడిపోయిందని తెలిపారు. ఈ పన్నుల విధానం వల్ల 43 వేల మంది రైతులు, లక్షలాది మంది కార్మికుల జీవనోపాధి ప్రమాదంలో పడిందని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు పెంచిన పన్నులను పునఃసమీక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని చంద్రబాబు కోరారు.

# ఇది తుఫాన్ ముందు ప్రశాంతత
# ఒప్పందానికి రాకపోతే బ్యాడ్ టైమే

### ఇరాన్‌కు ట్రంప్ తాజా హెచ్చరిక
### యుద్ధం ముగింపునకు 5 షరతులు

ఇరాన్‌కు చాలా క్లిష్టతరమైన సమయం రాబోతున్నదని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర హెచ్చరిక జారీ చేశారు. ఇరాన్‌పై అమెరికా దాడులను పునరుద్ధరిస్తుందని వస్తున్న వార్తల నేపథ్యంలో యూఎస్ నేవీ అడ్మిరల్‌తో కలిసి ఉన్న ఒక ఏఐ చిత్రాన్ని ఆయన సామాజిక మాధ్యమంలో షేర్ చేశారు. తుఫాన్‌తో అల్లకల్లోలంగా ఉన్న సముద్రంలో కొన్ని ఓడలు ఉన్న బ్యాక్‌గ్రౌండ్‌తో వీరిద్దరూ ఉన్నారు. ఆ చిత్రంలో ట్రంప్ కుడిచేయి పైకెత్తి చూపుడువేలుతో చూపిస్తూ హెచ్చరిస్తున్నారు. ఈ చిత్రంలో ఇస్లామిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇరాన్ జెండాను ఎగురవేస్తున్న దృశ్యం కన్పిస్తున్నది. అలాగే చిత్రంపై 'తుఫాన్‌కు ముందు ఉండే ప్రశాంతత ఇది' అని క్యాప్షన్ పెట్టారు. కాగా, శాంతి ఒప్పందం కుదుర్చుకోకపోతే ఇరాన్ చాలా దుర్భరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి ఉంటుందని ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఫ్రెంచ్ బ్రాడ్‌కాస్టర్ బీఎఫ్ఎంటీవీతో టెలిఫోన్ ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ త్వరలో శాంతి ఒప్పందానికి కనుక రాకపోతే ఈసారి ఇరాన్ అతి చెడ్డ సమయాన్ని ఎదుర్కొంటుందని హెచ్చరించారు. కాగా, ఇరాన్‌పై తీవ్రస్థాయిలో దాడులు చేసేందుకు పెంటగాన్ సన్నాహాలు చేస్తున్నదని, ఈసారి అధికారికంగా యుద్ధం పేరును 'ఆపరేషన్ స్లెడ్జ్‌హ్యామర్'గా మార్చేందుకు యోచిస్తున్నదని ఒక మిలిటరీ ఉన్నత అధికారి తెలిపారు.




**ఇరాన్‌కు ఐదు షరతులు..**

యుద్ధం ముగింపుపై అమెరికా, ఇరాన్ మధ్య సంప్రదింపులు కొనసాగుతున్నాయి. ఇరు వర్గాల మధ్య చర్చలకు సంబంధించి ఇరాన్ పంపిన ప్రతిపాదనలపై అమెరికా ఐదు షరతులు విధించినట్టు 'ఇరాన్ మీడియా' తెలిపింది. అమెరికా నుంచి ఎలాంటి స్పష్టమైన రాయితీలు అందులో లేవని, చర్చల్లో ప్రతిష్ఠంభనకు దారితీస్తున్నదని ఇరాన్ నాయకత్వం పేర్కొన్నది. అమెరికా పంపిన షరతుల జాబితాను 'ఫార్స్ న్యూస్ ఏజెన్సీ' విడుదల చేసింది. దీని ప్రకారం, ఇరాన్‌లోని అణు కేంద్రాల్లో ఒక్కదానికి మాత్రమే 'నిర్వహణ'కు అమెరికా అనుమతించింది. శుద్ధి చేసిన యురేనియం నిల్వలన్నీ అమెరికాకు స్వాధీనం చేయాలన్నది మరో షరతు. విదేశాల్లోని ఇరాన్ ఆస్తుల్లో 'కనీసం 25' శాతం కూడా విడుదల చేయబోమని యూఎస్ తెలిపింది. ఇరాన్ యుద్ధ నష్టాలకు పరిహారం ఉండదని పేర్కొన్నది. చర్చలు ప్రారంభంతోనే.. అంతటా ఘర్షణలు ఆపాలన్నది అమెరికా విధించిన ఐదవ షరతు.

అఖండ భూమి

సోమవారం 18-05-2026

## రాజపూడి వేదికగా యువగళం స్ఫూర్తికి నాంది ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పి. రాజశేఖర్




**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 17 (అఖండ భూమి న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారు చేపట్టనున్న రచ్చబండ కార్యక్రమం జగ్గంపేట మండలం రాజపూడిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం యొక్క ప్రతి అంశాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ , శ్రేణులను సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేసే దిశగా కృషి చేస్తున్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యులు లి పేరాబత్తుల రాజశేఖర్‌లి ఏర్పాట్లలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ రచ్చబండ ద్వారా ప్రజల సమస్యలను నేరుగా విని, వాటి పరిష్కారానికి మార్గం సుగమం చేసేందుకు నారా లోకేష్ రానున్నారు. ప్రజలతో మమేకమయ్యే ఈ వేదిక, గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి మరో అడుగుగా నిలుస్తుంది అని అన్నారు. జిల్లా నాయకత్వం, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమాలన్నీ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## పేదలకు వరం సీఎం సహాయనిధి : ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి




**వేల్పనూరు, శ్రీశైల నియోజకవర్గ శ్రీశైలం మే 17 (అఖండ భూమి న్యూస్):** వేల్పనూరు పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరం అని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి వేల్పనూరు నందు నియోజకవర్గ పరిధిలోని ఆయా గ్రామాలకు చెందిన 58 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 30 లక్షల విలువగల చెక్కులను ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుసహకారంతో పార్టీలకు అతీతంగా సహాయం కోరిన ప్రతి ఒక్కరికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా సాయం అందుతుందని అన్నారు. శ్రీశైల నియోజకవర్గ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి తెలిపారు

## పెట్రోల్ డీజిల్ ధరల పెంపు పై వైసీపీ పా ర్టీ ఆధ్వర్యంలో జరుగు ధర్నాను విజ యవంతం చేయాలి.మాజీ ఏమ్మెల్యే శ్రీదేవి పిలుపు



**పత్తికొండ మే 17 (అఖండ భూమి న్యూస్):** పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరల పెంపుపై వైసిపి పార్టీ రాష్ట్ర పిలుపు మేరకు పట్ట ణంలో సోమవారం ఉదయం10 గంట లకు పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవ మ్మ ఆధ్వర్యంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుదలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు వ్యతిరే కంగా ధర్నా కార్యక్రమాన్ని పత్తి కొండలోని నాలుగు స్తంభాల కూడలి వ ద్ద చేపట్టడం జరుతుందని ఆదివారం ఆ మె పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు ఈ కార్యక్రమానికితుగ్గలి.మద్దికేర.క్రిష్ణగిరి.వెల్దుర్తి మండలాలకు చెందిన వైఎస్ఆర్సి పి నాయకులు,కార్యకర్తలు పార్టీశ్రేణులు ప్రజాప్రతి నిధులు మాజీ ముఖ్యమంత్రి జగనన్న అభిమానులు పెద్ద ఎత్తున హా జరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చే యాలని మాజీ ఎమ్మెల్యే శ్రీదేవి పిలుపు నిచ్చారు.

## పుచ్చకాయల సాంబశివరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం



**త్రిపురాంతకం మే 17 (అఖండ భూమి న్యూస్):** శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి కొలుపుల సందర్భంగా, లికీ. శే. పుచ్చకాయల పెద్ద రామయ్య జ్ఞాపకార్థం ఎల్.వి ప్రసాద్ కంటి హాస్పిటల్, మార్కాపురం వారిచే 16-05-2026న శనివారం ఉదయం 9:00 గంటల నుంచి చెర్లోపల్లి గ్రామంలో పైరోడ్డు నందు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు 110 మంది కంటి పరీక్షలు అందించారు కంటికి సంబంధించిన సమస్యలు ఉన్నవారికి కొందరికి కళ్ళజోళ్లను సైతం అందించారు ఈ కార్యక్రమం కంచుపాటి కోటేశ్వరరావు గుత్త చిన్న ముత్తయ్య పుచ్చకాయల సాంబశివరావు గ్రామంలోని ప్రజలు తదితరులు పాల్గొన్నారు


## బూరుగుపూడిలో టీడీపీ కార్యకర్త కుటుంబానికి రూ.5 లక్షల బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**కాకినాడ జిల్లాకిర్లంపూడి, మే 17 (అఖండ భూమి న్యూస్):** టీడీపీ సభ్యత్వ బీమా పథకం కింద బూరుగుపూడికి చెందిన కార్యకర్త ప్రమాదంలో చనిపోవడంతో కుటుంబానికి వేణు చాముండేశ్వరి కి రూ.5 లక్షల ఆర్థిక సహాయం చెక్కును ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందజేశారు. కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో ఆదివారం సీనియర్ టిడిపి నాయకులు కుంచే తాతాజీ, మాజీ ఎంపిటిసి పాఠం శెట్టి రవి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో లబ్ధిదారుడు వేణుం చాముండేశ్వరికి రూ.5 లక్షల చెక్కును జగ్గంపేట ఎమ్మెల్యే, టీటీడీ బోర్డు సభ్యులు, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ అందజేశారు. మంగళగిరి పార్టీ కేంద్ర కార్యాలయం సమన్వయంతో ఈ సహాయం అందించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, “టీడీపీకి కార్యకర్తే ప్రాణం. చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ నాయకత్వంలో కార్యకర్తల సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. సభ్యత్వ బీమా పథకం ద్వారా ఆపదలో ఉన్న కుటుంబాలకు పార్టీ అండగా నిలుస్తోంది. ఇది డబ్బు మాత్రమే కాదు, టీడీపీ కుటుంబ బంధానికి నిదర్శనం” అన్నారు. ఈకార్యక్రమంలో పుష్కర ప్రాజెక్టు కమిటీ చైర్మన్ అడబాల భాస్కరరావు, ఎస్వీఎస్ అప్పలరాజు, తూము కుమార్, గుడాల రాంబాబు, పాఠం శెట్టి విశ్వనాథం, పాఠం శెట్టి మీసాల నాగేశ్వరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు బాలుకుల చిన్నోడు, ఫిషరీస్ చైర్మన్ మురా సత్తిబాబు, కుంచే శ్రీనివాస్, పాఠం శెట్టి కొండరాజులు, సోము పుచ్చయ్య, మంచం బాబ్జి, పాఠం శెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## మాజీఎంపీ మాధవి గారాలపుత్రిక..ఇక ‘ఆద్యశ్రీ ఇషిక ‘

ఎర్ర గొండమ్మ తల్లి సన్నిధిలో ఆడంబరంగా నామకరణోత్సవం..




**కొయ్యూరు అల్లూరి జిల్లా మే 17 (అఖండ భూమి న్యూస్):** అరకు మాజీ ఎంపీ గొడ్డేటి మాధవి, నేను సైతం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు కుసిరెడ్డి శివప్రసాద్ దంపతుల గారాల పుత్రికకు ‘ఆద్యశ్రీ ఇషిక ‘ గా ఆదివారం నామకరణం అంగరంగ వైభవంగా చేశారు. మండలంలోని శరభన్నపాలెం, నడింపాలెం గ్రామాల మధ్య వేంచేసియున్న శ్రీ ఎర్ర గొండమ్మ తల్లి అమ్మవారి సన్నిధిలో ఈ నామకరణోత్సవాన్ని వేద పండితులు, సన్నిహితులు, కుటుంబీకుల మధ్య ఆడంబరంగా, ఆధ్యాత్మికంగా నిర్వహించారు. పలువురు శ్రేయోభిలాషులు ఈ నామకరణ ఉత్సవంలో పాల్గొని ఆద్యశ్రీ ఇషిక కు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో రెండు కుటుంబాలకు చెందిన సన్నిహితులు, శ్రేయోభిలాషులు పాటు ఎర్రగుండమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గుడ్డేటి మహేష్, శరబన్నపాలెం మాజీ సర్పంచ్ దారకొండ నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# లోకేష్ పర్యటనకు సర్వం సిద్ధం

ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్




**కాకినాడ జిల్లా గండేపల్లి మే 17 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేట నియోజకవర్గంలో ఈనెల 18, 19 తేదీల్లో పర్యటించనున్న రాష్ట్ర మంత్రి, టిడిపి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ పర్యటన ఏర్పాట్లు తుది దశకు చేరుకున్నాయి. గండేపల్లి మండలం జెడ్. రాగంపేట పంచాయతీలోని పరిణయ ఫంక్షన్ హాల్ ప్రక్కన ఉన్న కాళీ లేఔట్ లోకేష్ బస కోసం సూపర్ స్ట్రక్చర్ ఏర్పాట్లు పూర్తయ్యాయి. తాళ్లూరు లిఫ్ట్ పైలాన్ పనులను, రచ్చబండ నిర్వహించే ప్రాంతాన్ని స్వయంగా ఈ ఏర్పాట్లను కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా స్వయంగా పర్యవేక్షించారు.

**పర్యటన షెడ్యూల్:**

- సోమవారం సాయంత్రం లోకేష్ జగ్గంపేట చేరుకుని పరిణయ ఫంక్షన్ హాల్ ప్రక్కన బస చేయనున్నారు.
- పామాయిల్ రైతులతో ముఖాముఖి కార్యక్రమం
- తాళ్లూరు లిఫ్ట్ 52 కోట్లతో మరమ్మత్తుల శంకుస్థాపన
- రాజపూడిలో రచ్చబండ కార్యక్రమం
- పరిణయ ఫంక్షన్ హాల్లో కార్యకర్తలతో ముఖాముఖి

ఈ పర్యటన యువతకు, రైతులకు, కార్యకర్తలకు ఉపయోగపడేలా రూపొందించామని జ్యోతుల నవీన్ తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు, జగ్గంపేట, గోకవరం మండలాల టిడిపి అధ్యక్షులు జీను మణిబాబు, కందుల చిట్టిబాబు, పాండ్రంగి రాంబాబు, దేవరపల్లి మూర్తి, అనుకూల శ్రీకాంత్, నీలం శ్రీను, జాస్తి వసంత్, బత్తుల ఎస్ బాబు, అడబాల ఆంజనేయులు, సాంబత్తుల చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై దాడులు చేస్తే సహించేది లేదు

బాధితుడికి కొండంత అండగా నిలిచిన శ్రీశైలం మండల టీడీపీ ఇన్‌చార్జ్ వై. యుగంధర్ రెడ్డి!

చంద్రశేఖర శర్మ ఆరోగ్య పరిస్థితిపై యుగంధర్ రెడ్డి ఆందోళన..

కర్నూలు మెడికవర్ ఆస్పత్రిలో ప్రత్యక్షమై పరామర్శ!"

వైద్యులతో స్వయంగా మాట్లాడి మెరుగైన చికిత్సకు హామీ ఇప్పించిన లీడర్.. యుగంధర్ రెడ్డి మానవత్వానికి నిదర్శనం

శ్రీశైలం నియోజకవర్గంలో రౌడీయిజం సాగనివ్వం: బాధితుడి కుటుంబానికి ధైర్యం చెప్పిన వై. యుగంధర్ రెడ్డి



**కర్నూల్ శైలం అఖండ భూమి న్యూస్ మే 17:** శ్రీశైల క్షేత్రంలో జర్నలిస్టుపై జరిగిన ఘోర దాడి ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. శ్రీశైల టీవీలో అత్యంత బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తున్న సీనియర్ ప్రతినిధి చంద్రశేఖర శర్మపై గుర్తుతెలియని దుండగుడు కత్తెరతో ప్రాణాంతక దాడికి పాల్పడటం విస్మయానికి గురిచేసింది. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన శర్మ ప్రస్తుతం కర్నూలులోని మెడికవర్ హాస్పిటల్‌లో అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారు. ఈ దారుణ ఉదంతం తెలుసుకున్న వెంటనే శ్రీశైలం మండల టీడీపీ ఇన్‌చార్జ్ వై. యుగంధర్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. రాజకీయాలకు అతీతంగా, మానవత్వమే పరమావధిగా భావించే యుగంధర్ రెడ్డి.. సమాచారం అందిన వెంటనే తన కార్యక్రమాలన్నింటినీ రద్దు చేసుకుని, నేరుగా కర్నూలులోని మెడికవర్ హాస్పిటల్‌కు చేరుకున్నారు.

**ఆస్పత్రిలో బాధితుడికి కొండంత ధైర్యం..**

హాస్పిటల్‌కు చేరుకున్న వై. యుగంధర్ రెడ్డి ఐసీయూలో చికిత్స పొందుతున్న చంద్రశేఖర శర్మను పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని స్వయంగా చూసి తీవ్ర దిగ్భ్రాంతిని, ఆవేదనను వ్యక్తం చేశారు. శర్మ చేతులు పట్టుకుని, “నేను ఉన్నాను.. మా పార్టీ ఉంది.. దేనికీ అధైర్యపడొద్దు” అంటూ కొండంత ధైర్యాన్ని నూరిపోశారు.

**వైద్యులతో అత్యవసర భేటీ..**

**మెరుగైన చికిత్సకు ఆదేశం!**

సమయస్ఫూర్తితో వ్యవహరించిన యుగంధర్ రెడ్డి, చంద్రశేఖర శర్మకు వైద్యం అందిస్తున్న మెడికవర్ హాస్పిటల్ ప్రధాన వైద్యులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. శర్మ శరీరానికి తగిలిన గాయాలు, ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, అందిస్తున్న అత్యవసర వైద్యం గురించి క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు. బాధితుడికి ఎలాంటి లోటు లేకుండా కార్పొరేట్ స్థాయిలో అత్యుత్తమ, మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య బృందాన్ని కోరారు. అవసరమైతే మరింత మంది నిపుణులైన వైద్యులను రంగంలోకి దించాలని, వైద్య ఖర్చుల విషయంలో వెనకాడాల్సిన అవసరం లేదని, దానికి సంబంధించిన పూర్తి బాధ్యతలను తాము చూసుకుంటామని యుగంధర్ రెడ్డి వైద్యులకు స్పష్టం చేశారు.

**జర్నలిస్టుల భద్రత మా బాధ్యత: యుగంధర్ రెడ్డి హెచ్చరిక**

బాధితుడిని పరామర్శించిన అనంతరం ఆస్పత్రి ప్రాంగణంలో వై. యుగంధర్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎండగట్టే జర్నలిస్టులపై ఇలాంటి ప్రాణాంతక దాడులు జరగడం ప్రజాస్వామ్యానికే సిగ్గుచేటని ఆయన మండిపారు. చంద్రశేఖర శర్మ వంటి నిబద్ధత గల జర్నలిస్టుపై కత్తెరతో దాడి చేయడం అత్యంత హేయమైన చర్య. శ్రీశైలం నియోజకవర్గంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ, రౌడీయిజం చేయాలని చూస్తే సహించేది లేదు. బాధితుడికి, ఆయన కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది. శర్మగారు త్వరగా కోలుకుని మళ్లీ తన విధుల్లో చేరాలని భ్రమరాంబా మల్లేశ్వర స్వామిని ప్రార్థిస్తున్నాను. నిందితులను కఠినంగా శిక్షించే వరకు మేము విశ్రమించం.” వై. యుగంధర్ రెడ్డి, శ్రీశైలం మండల టీడీపీ ఇన్‌చార్జ్

**కృతజ్ఞతలు తెలిపిన జర్నలిస్టు సంఘాలు..**

జర్నలిస్టుపై దాడి జరిగిన వెంటనే స్పందించి, ఆస్పత్రికి స్వయంగా వచ్చి వైద్యులతో మాట్లాడి అండగా నిలిచిన వై. యుగంధర్ రెడ్డి చొరవపై శ్రీశైలం, కర్నూలు జిల్లాల జర్నలిస్టు సంఘాలు, ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. ఆపదలో ఉన్న సమాజ సేవకుడికి (జర్నలిస్టుకు) ఒక పెద్ద దిక్కులా నిలబడిన యుగంధర్ రెడ్డి నాయకత్వాన్ని అందరూ అభినందిస్తున్నారు.

## శ్రీశైలం దేవస్థానంలో సాంస్కృతిక కార్యక్రమాలు






**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ మే 17:** దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా మరియు వారి బృందం, సంగారెడ్డి వారిచే సంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించబడుతున్నది. ఈ కార్యక్రమములో మహాగణపతిం, తాండవ నృత్యకరి, ఓం నమశ్శివాయ, శివపంచాక్షరీస్తోత్రంతదితర గీతాలకు శ్రీవర్ష, భవ్యశ్రీ, సహస్ర, శ్రీనిత్య, మన్విత, విష్ణుప్రియ, సాత్విక, చైత్ర తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ఆయా రోజులలో హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## శ్రీ స్వామి అమ్మవార్ల పల్లకీ ఉత్సవం




**శ్రీశైలం అఖండ భూమి న్యూస్ మే 17:** లోకకల్యాణంకోసం దేవస్థానం స్వామిఅమ్మవార్లకు పల్లకీ ఉత్సవం నిర్వహించనున్నది. ఈ పల్లకీ ఉత్సవం ప్రతి ఆదివారం, పౌర్ణమి మరియు మూలా నక్షత్రం రోజులలో దేవస్థాన సేవగా సర్కారి సేవగాజరిపించబడుతుంది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అమ్మవారి ఆలయ ఆశీర్వచన మండపంలో లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ అర్చకస్వాములు సేవాసంకల్పాన్ని పఠిస్తారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడుతుంది. అనంతరం శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకీలో వేంచేబు చేయించి శాస్త్రోక్తంగా షోడశోపచారపూజలు జరిపించబడతాయి. చివరకు పల్లకీ ఉత్సవం నిర్వహించబడుతుంది.

## పెట్రోల్, డీజిల్ ధరల పెంపుపై వైఎస్సార్సీపీ ధర్నాను విజయవంతం చేయాలి : తుగ్గలి మోహన్ రెడ్డి



**పత్తికొండ, మే 17 (అఖండ భూమి న్యూస్):** పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపును నిరసిస్తూ వైఎస్సార్సీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఉదయం 10 గంటలకు పత్తికొండ పట్టణంలోని నాలుగు స్తంభాల కూడలి వద్ద భారీ ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైఎస్సార్సీపీ యువ నాయకులు తుగ్గలి మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ ఆధ్వర్యంలో జరుగుతుందని ఆయన ఆదివారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా చేపట్టే ఈ ధర్నాలో తుగ్గలి మండలానికి చెందిన వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, జగనన్న అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పెరిగిన పెట్రోల్ డీజిల్ కు నిరసనగా వైసీపీ ఆధ్వర్యంలో నిరసనలు



**మాచవరం మే 17.( అఖండ భూమి న్యూస్):** వైయస్సార్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జరిగిన పెట్రోల్ డీజిల్ ధరలకు వ్యతిరేకంగా పిడుగురాళ్ల పట్టణంలో వైసిపి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు గురజాల మాజీ శాసనసభ్యులు కాసు మహేష్ రెడ్డి ఆదివారం తెలిపారు. కార్యక్రమానికి గురజాల నియోజకవర్గం లోని మాచవరం దాచేపల్లి గురజాల పిడుగురాళ్ల మండలాల వైసీపీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని మాజీ ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి కోరారు. అలాగే ఉదయం 11 గంటలకు మాచవరం మండలం మల్లవోలు గ్రామంలోని మార్టిన్ లూథరన్ చర్చి మూడవ వార్షికోత్సవ కార్యక్రమంలో హాజరవుతారని మల్లవోలు వైసిపి నాయకులు తెలిపారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగిసిన విద్యా వారోత్సవాలు

-'ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ఏడు రోజుల కార్యక్రమాలు

-రాష్ట్రస్థాయిలో క్రీడా ప్రతిభ చాటిన విద్యార్థులకు సన్మానం

-సిఎస్ఆర్ నిధులు సమకూర్చిన సింగరేణ యాజమాన్యానికి ధన్యవాదాలు

-ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్





**బెల్లంపల్లిమే 17(అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న"ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా కళాశాల విద్యాశాఖ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న"విద్యా వారోత్సవాలు" ఆదివారం ముగిశాయని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ తెలిపారు.ఈనెల 11న ప్రారంభమైన వాత్సవాలు ఏడు రోజుల పాటు వివిధ కార్యక్రమాలు,ప్రదర్శనలు, వినూత్నమైనటువంటి అంశాలతో కొనసాగాయి.చివరి రోజు అయిన ఆదివారం సెలవు రోజు కూడా ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి తోపాటు పలువురు అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు, సూపరింటెండెంట్,సిబ్బంది,విద్యార్థులు హాజరై కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు.

**సన్మానాలు.. అభినందనలు..**

విద్యా వారోత్సవాల ముగింపు సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీజెడ్సీ విద్యార్థిని సనా అంజుమ్ ను ఘనంగా సన్మానించారు.సాఫ్ట్బాల్ అలాగే నెట్ బాల్ పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరిచినందుకు గాను విద్యార్థినిని అభినందించారు.భవిష్యత్తులో మరిన్ని ఉన్నతె శిఖరాలకు చేరుకోవాలని అధ్యాపకులు ఆకాంక్షించారు.

**సింగరేణి యాజమాన్యానికి ధన్యవాదాలు**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.5 లక్షల సిఎస్ఆర్ నిధులతో మినరల్ వాటర్ ప్లాంటును మంజూరు చేసిన బెల్లంపల్లి ఏరియా సింగరేణి యాజమాన్యానికి బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల తరపున ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ధన్యవాదాలు తెలియజేశారు.విద్యా వారోత్సవాల సందర్భంగా ఏరియా జిఎం కృతజ్ఞతలు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్,వైస్ ప్రిన్సిపాల్ మేడ తిరుపతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు,అధ్యాపకులు, సూపరింటెండెంట్,బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# పెళ్లిని వ్యాపారంగా మార్చిన యువతా మేల్కోండి!

లేదంటే ఒంటరితనమే మీకు మీరు వేసుకునే శిక్ష అవుతుంది!!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 17 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజుల్లో మూడు పదుల వయసు దాటిన యువతి యువకులకు పెళ్లి ఎందుకు కావడం లేదు? ఎందుకు మూడు పదుల వయసు దాటినా ఏ ఒక్క సంబంధం కుదరడం లేదు?దానికి కారణం దేవుడు కాదు!జాతకం కాదు, సమాజం కాదు!! మీ అత్యాశ, మీ అహంకారం, మీ వ్యాపార దృష్టి!!! మొదట అబ్బాయిల సంగతి చూద్దాం రండి. అబ్బాయిల కోరికల చిట్టా కాదు! కాదు పెళ్ళి అనే వ్యాపారంలో కోరుకునే లాభాల చిట్టా . అమ్మాయి అందంగా ఉండాలి ఉద్యోగం చేయాలి, పెద్ద పెద్ద చదువులు చదివి ఉండాలి, లక్షలకు లక్షలు కట్నం తీసుకురావాలి, బంగారం, ఆస్తి కూడా ఉండాలి. అంటే ఏమిటి? అసలు మీకు భార్య కావాలా? లేదా అందం ం జీతం ం కట్నం ం ఆస్తి అనే ప్యాకేజీ కావాలా? మీకు మీ జీవితాన్ని నడిపే శక్తి లేదా? మీ అసమర్థతను, చేతగానితనాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఒక అమ్మాయి డబ్బు కావాలా? ఇప్పుడు అమ్మాయిల సంగతి కూడా చెప్పాలి.. ఈరోజుల్లో అమ్మాయిలు ఏం తక్కువ కాదు రెండు ఆకులు ఎక్కువనే చదివారు అబ్బాయిలకంటే! అబ్బాయి అందంగా ఉండాలి. నెలకు లక్షరూపాయలు సంపాదించాలి, అత్తమామల దగ్గర ఉండకూడదు, పెళ్లైన వెంటనే వేరు కాపురం పెట్టాలి. పెద్ద పెద్ద ఆస్తులు ఉండాలి. అంటే ఏమిటి? మీకు భర్త కావాలా? లేదా రెడి మేడ్ లైఫ్ ప్యాకేజ్ కావాలా? ఇద్దరూ కలిసి పెళ్లిని.. బజార్లో అమ్మే సరుకులా మార్చేశారు. "ఇది సరిపోలేదు" "అది ఇంకా బెటర్ వస్తుంది" "ఇంకొంచెం ఆగితే మంచి మ్యాచ్ దొరుకుతుంది" అంటూ వయసు పెరిగిపోతుంది. సంబంధాలు తగ్గిపోతాయి. చివరికి మిగిలేది ఒంటరితనం! మూడు పదులు దాటాక అకస్మాత్తుగా బుద్ధి వస్తుంది: "అయ్యో... నేను చాలా ఎక్కువగా ఆశించానేమో" "అయ్యో... మంచి సంబంధాలు వదులుకున్నానేమో" అప్పటికే ఆలస్యం. అప్పుడు చేసుకోవాలన్నా మీకు ముందుకు వచ్చే వాళ్లు ఉండరుమీరు మీ షరతులు తగ్గించుకున్నా అప్పుడు మిమ్మల్ని నమ్మే వాళ్లు, మిమ్మల్ని చేసుకునేవాళ్ళు ఎవరూ ఉండరు! "ఎందుకు ఇంత లేట్?" అనే ప్రశ్న మిగులుతుంది. ఇదే జీవిత సత్యం!! పెళ్లి అనేది జీతాల పోటీ కాదు! అందాల ప్రదర్శన కాదు!! ఆస్తుల లెక్క కాదు!!! పెళ్లిఅనేది ఇద్దరూ కలిసి ఎదగడానికి, ఒకరిని ఒకరు అర్థం చేసుకోవడానికి జీవితాన్ని పంచుకోవడానికి..! ఓ యువతా... ఈరోజు మీకు ఉన్న ఎంపికలు రేపు ఉండవు. అత్యాశను ప్రేమ అనుకుంటే చివరికి మిగిలేది పశ్చాత్తాపమే.

ఇప్పటికైనా గుర్తు పెట్టుకోండి: పర్ఫెక్ట్ మనిషి ఉండదు!
పర్ఫెక్ట్ ప్యాకేజ్ అనేది మాయ!!
మంచి మనసు, అర్థం చేసుకునే గుణమే నిజమైన సంపద!!!
లేకపోతే మీరు పెళ్లిని వ్యాపారంగా చేసినందుకు జీవితం మిమ్మల్ని
ఒంటరిగా నిలబెడుతుంది.
గుర్తుపెట్టుకోండి..
మన అమ్మానాన్న ఎలా ఉన్నా మనకు నచ్చుతారు,
మన తోబుట్టువులు ఎంత అందవికారంగా ఉన్నా మనకి ఇబ్బంది అనిపించదు.
కానీ జీవిత భాగస్వామిని ఎంచుకునేటప్పుడు మాత్రం ఇంత అందంగా ఉండాలి, అంత లావుఉండాలి, ఇంత పొడుగు ఉండాలి, ఇంతే వయసు ఉండాలి
ఇలా వంద క్వాలిఫికేషన్స్ చూస్తాం.
ఇది చాలా తప్పండి..!
అమ్మా నాన్నలు మనకెందుకు అందంగా కనిపిస్తారంటే..
అమ్మా నాన్నల మనసుని ప్రేమిస్తాం.
కానీ జీవిత భాగస్వాముల శరీరాన్ని ప్రేమిస్తాం.
అందుకే అందం అందం అని ఎగబడుతున్నాం.
అందం శాశ్వతం కాదని గుర్తుపెట్టుకోండి..!
మంచి మనసున్న వారు ఏకంకండి ప్లీజ్!
అందం అందం అని పాకులాడితే,
ఆస్తి ఆస్తి అనే ఎగబడితే,
కట్నం కట్నం అని కోరికలు పెంచుకుంటూ పోతే
శాలరీలనీ, ప్యాకేజీలని అత్యాశలకు పోతే ..
చివరికి మీ ముఖం చూసే మనిషికూడా ఉండదు!
మీ జీవితంలోకి వచ్చే జీవిత భాగస్వామి ఉండదు.

# కాలం మారినా చెదరని చెలిమి

మోహులంబి గృహప్రవేశంలో టెన్త్ క్లాస్ మిత్రుల ఆత్మీయ సందడి

చిన్ననాటి జ్ఞాపకాలతో మురిసిన స్నేహబంధం.. నవ్వులు, పలకరింపులతో కళకళలాడిన వేడుక



**మహబూబ్ నగర్. మే 17. అఖండ భూమి న్యూస్ ;** పాఠశాల రోజులలో మొదలైన స్నేహం జీవితాంతం నిలిచిపోతుందనే మాటను టెన్త్ క్లాస్ మిత్రబృందం మరోసారి నిజం చేసింది. కాలం గడిచినా.. ఒక్కొక్కరు ఒక్కో దారిలో సాగినా.. చిన్ననాటి చెలిమి మాత్రం ఏమాత్రం చెదరలేదని మోహులంబి నూతన గృహప్రవేశ వేడుక స్పష్టం చేసింది. ఆత్మీయ వాతావరణంలో సాంప్రదాయబద్ధంగా నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి టెన్త్ క్లాస్ బ్యాచ్కు చెందిన మిత్రులు కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. చాలా రోజుల తర్వాత ఒకేచోట కలుసుకున్న స్నేహితులు పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ ఆనందంలో మునిగిపోయారు. పాఠశాల రోజుల సరదా సంఘటనలు, ఆటపాటలు, తరగతి గదుల మధురానుభూతులను గుర్తు చేసుకుంటూ వేడుకను మరింత ఉత్సాహభరితంగా మార్చారు. మిత్రుల రాకతో మోహులంబి కుటుంబంలో ఆనందం వెల్లివిరిసింది. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుంటూ ఫోటోలు దిగుతూ సందడి చేశారు. "చిన్ననాటి స్నేహం ఎంత స్వచ్ఛమో.. అంతే చిరస్థాయిగా ఉంటుంది. స్నేహితుల ఆనంద క్షణాల్లో భాగస్వామ్యం కావడం ఎంతో ఆనందంగా ఉంది" అని మిత్రబృందం సభ్యులు పేర్కొన్నారు. గృహప్రవేశ వేడుకలో మిత్రుల కలయిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. మోహులంబి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేసిన స్నేహితులు.. కొత్త ఇంటిలో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని ఆకాంక్షించారు. చిన్ననాటి చెలిమి మళ్లీ ఒక్కచోట చేరడంతో గృహప్రవేశ వేడుక ఆప్యాయ అనుబంధాలకు వేదికగా మారింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన : డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేత...!





**నల్లగొండ జిల్లా ప్రతినిధి కురుపాటి గణేష్ నల్లగొండ జిల్లా మే 17 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా కేంద్రంలోని స్థానిక క్లాసిక్ రెస్టారెంట్లో శనివారం వివాహ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది..వికారాబాద్ జిల్లా, వికారాబాద్ మండలం పరిధిలోని ఎర్రబెల్లి గ్రామానికి చెందిన ప్రముఖ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సీనియర్ న్యాయవాది మహమ్మద్ జాఫర్ కుమార్తె వివాహ మహోత్సవ రిసెప్షన్ వేడుకకు నల్లగొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు పున్న కైలాష్ నేత ముఖ్య అతిథిగా హాజరయ్యారు..ఈ సందర్భంగా పున్న కైలాష్ నేత నూతన వధూవరులను పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి వారిని ఆశీర్వదించారు. నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, సంతోషకరమైన వైవాహిక జీవితాన్ని గడపాలని ఆయన ఆకాంక్షించారు..అలాగే వరుడి కుటుంబ సభ్యులకు, న్యాయవాది మహమ్మద్ జాఫర్ కుటుంబ సభ్యులకు ఆయన ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు..ఈ శుభకార్యంలో డీసీసీ అధ్యక్షులు పున్న కైలాష్ నేతతో పాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నియోజకవర్గ, జిల్లా స్థాయి ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు..డీసీసీ అధ్యక్షుడి వెంట వచ్చిన ఆయన అధికారిక బృందం (పున్న కైలాష్ నేత టీం) సభ్యులు, నల్లగొండ మరియు వికారాబాద్ జిల్లాలకు చెందిన కాంగ్రెస్ శ్రేణులు ఈ వేడుకలో పాల్గొని సందడి చేశారు..విచ్చేసిన అతిథులందరికీ మహమ్మద్ జాఫర్ కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఈడీ సోదాలు.. భవనం పైనుంచి పడేసిన డబ్బు సంచులు..!




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 17 (అఖండ భూమి న్యూస్):** మట్నహాలీలోని ఖరార్ ప్రాంతంలో ఈడీ దాడులు చేస్తుండగా నోట్ల కట్టలతో నిండిన సంచులు దొరికినట్లు తెలుస్తోంది. వెస్ట్రన్ టవర్స్లోని ఓ ఫ్లాట్లో సోదాలు చేస్తుండగా.. రూ.500 నోట్లతో నిండిన రెండు సంచులను తొమ్మిదో అంతస్తు నుంచి పడేసినట్లు సమాచారం. పంజాబ్, చండీగఢ్లోని పలు ప్రాంతాల్లో ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఈరోజు (గురువారం) సోదాలు నిర్వహించారు. భూ కుంభకోణం, మనీలాండరింగ్ ఆరోపణల కేసుల్లో భాగంగా ఈడీ దాడులు చేసింది. కొందరు బిల్డర్లు, రియల్ ఎస్టేట్ కంపెనీలకు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాల్లో సోదాలు చేశారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం కింద సన్టెక్ సిటీ ప్రాజెక్ట్, అజయ్ సెహగల్, ఏబీఎస్ టౌన్షిప్స్, ఆల్టస్ బిల్డర్స్, ధీర్ కన్స్ట్రక్షన్స్ సహా అనుబంధ సంస్థలకు చెందిన ఆఫీసులపై దాడులు చేశారు. అయితే, మట్నహాలీలోని ఖరార్ ప్రాంతంలో ఈడీ దాడులు చేస్తుండగా నోట్ల కట్టలతో నిండిన సంచులు దొరికినట్లు తెలుస్తోంది. వెస్ట్రన్ టవర్స్లోని ఓ ఫ్లాట్లో సోదాలు చేస్తుండగా.. రూ.500 నోట్లతో నిండిన రెండు సంచులను తొమ్మిదో అంతస్తు నుంచి పడేసినట్లు సమాచారం. నేలపై నోట్ల కట్టలు పడి ఉన్న వీడియోలు సోషల్ మీడియాలో వైరల్గా మారాయి. ఈ నగదుకు భూ కుంభకోణం కేసుతో సంబంధం ఉందా, లేదా? అనే అంశంపై స్పష్టత లేదు. మరోవైపు నగదు సంచులు దొరికినట్లు ఈడీ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. ఆ వీడియోలను ఎస్ఏడీ నాయకుడు బిక్రమ్ సింగ్ మజితియా తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశాడు. ఈడీ దాడుల సందర్భంగా నగదును ఇలా పడేశారంటూ పోస్టులో పేర్కొన్నాడు. దీంతో ఆ వీడియోలు వైరల్ అయ్యాయి.

# ఉపాధి హామీ సిబ్బందికి తీపి కబురు...

రూ.కోటి వరకు ప్రమాద బీమా వర్తింపు..

వేతన బకాయిల కింద రూ.78కోట్లు విడుదల..



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి; మే 17 (అఖండ భూమి న్యూస్):** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పరిధిలో పనిచేస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలోని 3,700మంది సిబ్బందికి రూ.కోటి వరకు ఉచిత వ్యక్తిగత ప్రమాద బీమా సౌకర్యం కల్పించనుంది. కార్పొరేట్ శాలరీ ప్యాకేజీ పథకం కింద ఎస్బీఐ బ్యాంకుతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు ఉద్యోగి జీతం ఆధారంగా రూ.40లక్షల నుంచి రూ.కోటి వరకు ఈ బీమా వర్తింపచేయనున్నారు. ప్రమాద బీమా కోసం అటు ఉద్యోగులు, ఇటు ప్రభుత్వం ఎటువంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదు. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరి, మార్చి నెలలకు సంబంధించి రాష్ట్రంలోని 11,760 మంది ఉపాది హామీ సిబ్బంది జీతాలు చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.78కోట్లు విడుదల చేసింది. మరోవైపు ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న కూలీల వేతన బకాయిలను చెల్లించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఫిబ్రవరి 10నుంచి మార్చి 31వరకు ఉన్న రూ.383కోట్ల వేతన బకాయిలను చెల్లించేందుకుగాను కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీచేసింది. వారం రోజుల్లోగా కూలీల ఖాతాల్లోకి నేరుగా జమ అవుతాయి. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 20 ఏళ్లుగా పని చేస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లను ఫిక్స్డ్ టర్మ్ ఎంప్లాయ?సగా(ఎఫ్టీఈ)లుగా గుర్తించాలని, ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రాజిరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ దివ్యకు ఈ మేరకు వినతిపత్రం ఇచ్చారు.

## రాజపూడి వేదికగా యువగళం స్ఫూర్తికి నాంది - ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, ఎమ్మెల్సీ పి. రాజశేఖర్





**కాకినాడ జిల్లా జగ్గంపేట మే 17:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మానవ వనరుల అభివృద్ధి, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ గారు చేపట్టనున్న రచ్చబండ కార్యక్రమం జగ్గంపేట మండలం రాజపూడిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిస్థాయిలో జరుగుతున్నాయి. ఈ కార్యక్రమం యొక్క ప్రతి అంశాన్ని స్వయంగా పర్యవేక్షిస్తున్న జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ జ్యోతుల నవీన్ , శ్రేణులను సమన్వయం చేస్తూ కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేసే దిశగా కృషి చేస్తున్నారు. అదేవిధంగా, శాసనమండలి సభ్యులు లి పేరాబత్తుల రాజశేఖర్లి ఏర్పాట్లలో చురుగ్గా పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూరచ్చబండ ద్వారా ప్రజల సమస్యల...

# గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

80 కిలోల గంజాయి స్వాధీనం

ముగ్గురు అరెస్ట్, ఇద్దరు పరారీ.



**జి.మాడుగుల, మే 17 అఖండ భూమి:** జి.మాడుగుల పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి రవాణాకు సంబంధించిన కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ సాయిరాం పడాల్ తెలిపారు. మే 17న ఎన్డీపీఎస్ చట్టంలోని పలు సెక్షన్ల కింద క్రైమ్ నెం. 26/2026గా కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఈ కేసులో మొత్తం ఐదుగురు నిందితులు ఉన్నారన్నారు. వారిలో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. వీరిని త్వరలోనే పట్టుకుంటామని అన్నారు. కేసులో 80 కిలోల గంజాయి, మూడు మొబైల్ ఫోన్లు, ఒక ద్విచక్ర వాహనం, ఒక అశోక్ లేలాండ్ వ్యాన్ను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ సాయి రామ్ పడల్ వివరించారు. ముగ్గురు నిందితులను కోర్టులో హాజరుపర్చి న్యాయమూర్తి ఆదేశాలతో రిమాండ్ కు తరలించామని తెలిపారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాచవరం వాసవి ,వనిత క్లబ్ అధ్యక్షురాలుగా తెల్లాకుల లావణ్య



**మాచవరం మే 17 (అఖండ భూమి న్యూస్):** మాచవరం మండలం వాసవి మరియు వనిత క్లబ్ అధ్యక్షులుగా తెల్లాకుల లావణ్య ఆదివారం ప్రమాణ స్వీకారం చేశారు. నరసరావుపేట సీతారామ కళ్యాణ మండపంలో నిర్వహించిన వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షులు సిద్ధ సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు . సెక్రటరీగా చిటీప్రోలు ఉమా పార్వతి ట్రెజరర్ గా కొత్త భాగ్యలక్ష్మి లచే ప్రమాణ స్వీకారం చేయించారు. నూతనంగా ఎన్నికైన వనితా క్లబ్ అధ్యక్షురాలు తెల్లాకుల లావణ్య మాట్లాడుతూ వాసవి క్లబ్ మరియు వనిత క్లబ్ ద్వారా ప్రజాసేవ చేసేందుకు తనకు ఇచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేసుకోకుండా ప్రతి ఒక్కరికి సహాయ సహకారాలు అందిస్తానని అని అన్నారు అనంతరం నూతన కార్యవర్గాన్ని వాసవి ఇంటర్నేషనల్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాచవరం కళ్యాణమండపం అధ్యక్షులు చిట్టిప్రోలు నరసింహారావు తెల్లాకుల సైదారావు కొత్త వెంకటేష్ పలువురు ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు

## అన్నం పరబ్రహ్మ స్వరూపం అన్నిదానాలకంటె- అన్నదానం గొప్పది





**బెల్లంపల్లి మే 17 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా,బెల్లంపల్లి పట్టణం ఆదివారం బెల్లంపల్లిలోని కాంట చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ ప్రాంతంలో అమ్మ ఒడి ఎన్ జి ఒ అన్నదాత ప్రాజెక్ట్ అలాగే టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతగా నిర్వహించడం జరిగింది.బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 2020 రోజున ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా బెల్లంపల్లి పట్టణంలో ఎందరో...ఆకలి తీరుస్తూ బెల్లంపల్లి పట్టణంలో 384 వారాలు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఆదివారం మలోత్ లక్ష్మి జ్ఞాపకార్థంగా వారి కొడుకు-కోడలు మలోత్ స్వప్న -ప్రసాద్, మనుమడు-మనుమరాలు గౌతమ్ గణేష్,లక్ష్మి త్రినయని సహాకారంతో అన్నదాన కార్యక్రమము యాచకులకు, నిరుపేదలకు,దినసరి అడ్డ కూలీలకు, బాటసారులకు సుమారు 200 మందికి అన్నదానం చేయడం జరిగింది.అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్,టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ.. అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 384 వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు.ఈ కార్యక్రమంలో దాతల కుటుంబ సభ్యులు అమ్మ ఒడి సభ్యులు హనుమాండ్ల సువర్ణ,గన్నేవరం తిరుమల చారి, మాటూరి వర ప్రసాద్,చెందుపట్ల లింగమూర్తి, ఎండీ.యుసుఫ్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# డస్ట్ తో మురికికాలువల నిర్మాణం


-ఇసుకకు బదులుగా డస్ట్ కలుపుతున్న కాంట్రాక్టర్..

-పట్టించుకోని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు..

-అధికారులకు తెలియకుండా జరుగుతుందంటే నమ్ముతారా..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ మే: 17 (అఖండ భూమి న్యూస్)** ఆర్మూర్, పట్టణంలో అభివృద్ధి పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం టియుఎఫ్ ఐడీసీ నిధులను మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిధులతో ఆర్మూర్ లోని 23వ వార్డు, రాజారాం నగర్, మామిడిపల్లి వరకు ప్రధాన రోడ్లకు ఇరువైపుల మురికి కాలువలు నిర్మిస్తున్నారు. మురికి కాలువలు నిర్మిస్తున్న కాంట్రాక్టర్ నిబంధనలకు విరుద్ధంగా ఇసుకకు బదులుగా పూర్తిగా డస్టును వినియోగించి మురికి కాలువలు నిర్మిస్తున్నారు. వాస్తవానికి ఇసుక లభించనట్లయితే 50 శాతం డస్ట్ వినియోగించి మురికి కాలువలు నిర్మించాల్సి ఉంది. అయితే ఆర్మూర్ లో అవసరం మేరకు ఇసుక లభిస్తుంది. మురికి కాల్వ పనులకు డస్ట్ వినియోగించే అవసరం లేదు. కానీ కాంట్రాక్టర్ కక్కుర్తి పడి కనీసం 50 శాతం ఇసుకను సైతం సిమెంట్ లో కలపకుండా పూర్తిగా డస్ట్ తో మురికి కాల్వలను నిర్మిస్తున్నాడు. ఈ పనులను పర్యవేక్షిస్తున్న పబ్లిక్ హెల్త్ ఏఈ, డిఈ, ఈఈ లకు మురికి కాలువల నిర్మాణ పనులు నాసిరకంగా నిర్మిస్తున్నది కనిపించడం లేదు. పబ్లిక్ హెల్త్ శాఖకు చెందిన సూపర్ వైజర్ సైతం సైట్ వద్ద లేకపోవడం గమనార్హం. దీంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ ఇసుకకు బదులుగా డస్ట్ ను కలుపుతూ నాసిరకంగా పనులు చేస్తున్నారు. నాసిరకంగా పనులు జరగడం వలన నిర్మాణాలు జరిగిన కొన్ని నెలలకే మురికి కాలువలు దెబ్బ తినే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికైనా కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న మురికి కాలువ నిర్మాణ పనులను పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు దగ్గరుండి పరిశీలించి నాణ్యతగా నిర్మాణం జరిగే విధంగా చూడాలని స్థానికులు కోరుతున్నారు.



# వర్షా కాలంలో నోరూరుంచే మొక్క రెసిపీస్.. ఇలా ట్రై చేయండి!







వర్షాకాలం మొదలైదంటే చాలు వాతావరణంలో మార్పులతో పాటు మన ఆలోచనల్లో కూడా మార్పులు వస్తాయి. వర్షాలు పడిన వెంటనే వేడి వేడిగా, కారంకారంగా ఏదైనా తినాలి అని మనసు లాగేస్తుంది. ముఖ్యంగా వేడిగా బజ్జీలు కనిస్తే మనసు అస్సలు ఆగదు. చటుక్కున నోట్లో వేసుకోవాలనిపిస్తుంది. కానీ అలాంటి ఆయిలీ ఫుడ్ తినడం వల్ల కొన్ని అనారోగ్య సమస్యలు రావచ్చు. కాబట్టి ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకుండా, వర్షం కాలంలో నోటి రుచిగా ఉండే మొక్కజొన్నలు, వాటి నుండి రుచికరమైన, ఆరోగ్యకరమైన వంటకాలను ఎలా తయారు చేసుకోవచ్చో తెలుసుకుందా పదండి. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు. వర్షా కాలంలో లభించే మొక్క జొన్నలు మన ఆరోగ్యానికి ఎంతో ఫోషకాలను అందించడంతో పాటు నోటికి మంచి రుచిని కూడా అందిస్తాయి. అయితే, ఈ మొక్కజొన్నతో మీరు అనేక రకాల రుచికరమైన వంటకాలను తయారు చేసుకోవచ్చు. ఇందుకు కోసం వాటికి కొన్ని రుచికరమైన మసాలా దినుసులు ఉంటే చాలు. మొక్కజొన్నతో రుచికరమైన వంటకం తయారు చేసుకోవచ్చు.

ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది. ఫస్ట్‌గా రోస్టెడ్ కార్న్ దీన్ని చాలా ఈజీగా తయారు చేసుకోవచ్చు. దీని టేస్ట్ కూడా అదిరిపోతుంది. దీన్ని తయారు చేసుకునేందుకు. మొటగా మీరు ఒక మొక్కజొన్నను తీసుకొని గ్యాస్ మీద తక్కువ మంట మీద వేయించాలి. తరువాత ఒక నిమ్మకాయ తీసుకొని, దానిలో నల్ల ఉప్పు వేసి, మొక్కజొన్న మీద రుద్దు ఆ తర్వాత దాన్ని ఒక ప్లేట్‌లోకి తీసుకొని తింటే చాలా రుచికరంగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం మొక్కజొన్న చాట్. ఇది ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని తయారు చేయడానికి, మొదట ఒక పాత్రలో నీటిని మరిగించి, ఆపై మొక్కజొన్న గింజలను ముక్కలుగా కట్‌చేసి వాటిని 10 నిమిషాలు ఉడకబెట్టండి. ఆ తర్వాత దానిని ఒక ప్లేట్‌లో తీసి ఉల్లిపాయ, టమోటా, పచ్చిమిర్చి, ఉప్పు, చాట్ మసాలా జోడించండి. ప్లేట్‌లోకి సర్వ్ చేసుకొని తింటే నోటికి ఎంతో రుచిగా ఉంటుంది.

మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది. మొక్కజొన్నలో తయారు చేసుకునే మరో వంటకం గ్రిల్డ్ కార్న్. దీన్ని తయారు చేయడానికి, మొక్కజొన్న కాబ్స్ తీసుకొని వాటి తొక్క తీయండి. తరువాత గ్రిల్ ను తక్కువ మంట మీద వేడి చేయండి. తరువాత మొక్కజొన్న కాబ్స్ ను గ్రిల్ మీద ఉంచి, వాటిని మధ్యలో తిప్పుతూ కనీసం 10 నుండి 15 నిమిషాలు ఉడికించాలి. దాని తర్వాత దానిపై వెన్న రాసి, పైన ఉప్పు, చాట్ మసాలా వేయండి. ఇది కూడా చాలా రుచిగా ఉంటుంది.

ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు. ఈ రోజుల్లో పిల్లలు ప్రతి వంటకంలోనూ జున్ను ఇష్టపడతారు. కాబట్టి మీరు మొక్కజొన్నకు కొత్త వెర్షన్ కూడా ఇవ్వవచ్చు. ముందుగా దానిని నీటిలో మరిగించండి. తరువాత దానికి జున్ను వేసి కొంత సమయం కాల్చండి. మీకు కావాలంటే, మీకు ఇష్టమైన కూరగాయలను కూడా అందులో చేర్చవచ్చు.

తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి. తందూరి మొక్కజొన్న కూడా ఎంతో రుచిగా ఉంటుంది. దీన్ని ఎలా తయారు చేసుకోవాలంటే. ఫస్ట్ మొక్కజొన్న తొక్క తీసి పక్కన పెట్టుకోండి. తరువాత ఒక పాత్రలో నీరు మరిగించి, ఆ తరువాత మొక్కజొన్నను 5 నిమిషాలు ఉంచి, తక్కువ మంట మీద మరిగించండి. తందూరి మసాలా చేయడానికి, పెరుగులో ఉప్పు, ఎర్ర కారం, చాట్ మసాలా నల్ల ఉప్పు కలిపి బాగా కలపండి. తరువాత ఈ మిశ్రమాన్ని బ్రష్ సహాయంతో అప్లై చేయండి. చిన్న స్టౌపై కాల్చుకొండి.

### నేడు ప్రపంచ రక్తదాతల దినోత్సవం.. చరిత్ర, ప్రాముఖ్యత,

# ఈ ఏడాది రక్తదాతల దినోత్సవం థీమ్ ఏమిటంటే..



రక్తదానం చేయండి.. ప్రాణదాత కండి ఈ నినాదం గురించి అందరికీ తెలిసిందే. రక్తదానాన్ని గొప్ప దానంగా భావిస్తారు. ఒక యూనిట్ రక్తంముగ్గురు జీవితాలను కాపాడుతుంది. ఇలా రక్తం దానం చేయడం వలన ప్రాణం కాపాడడమే కాదు.. ఆరోగ్యానికి కూడా లాభం. అత్యవసర పరిస్థితుల్లో సరైన సమయంలో రక్తం అందుబాటులో లేకపోతే.. అది రోగి జీవితానికి ప్రాణాంతకం కావచ్చు. ప్రతి సంవత్సరం జూన్ 14వ తేదీ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం. ప్రస్తుతం అన్ని దానాల్లో కెల్లా రక్తదానం గొప్ప దానంగా పరిగణించబడుతుంది. శరీరంలో తగినంత రక్తం లేకపోవడం ఆరోగ్యంపై చెడు ప్రభావాన్ని చూపుతుంది. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు.. సరైన సమయంలో రక్తం బాధితునికి అందుబాటులో లేకపోతే.. అప్పుడు రోగి జీవితం ప్రమాదంలో పడవచ్చు. అయితే రక్తదానం ఆవశ్యకతను తెలియజేస్తూ ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటారు. ఈ రోజు ప్రధాన లక్ష్యం.. ప్రజలలో రక్తదానం గురించి అవగాహన కల్పించడం. కనుక ఈ రోజు ప్రపంచ రక్తదాతల దినోత్సవానికి సంబంధించిన కొన్ని విషయాల గురించి తెలుసుకుందాం. ప్రపంచ రక్తదాతల దినోత్సవం చరిత్ర ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని తొలిసారిగా 2004లో జరుపుకున్నారు. 2005లో 58వ ప్రపంచ ఆరోగ్య సభ దీనిని వార్షిక ప్రపంచ కార్యక్రమంగా ప్రకటించింది. అప్పటి నుంచి రక్తదాతల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం జూన్ 14న జరుపుకుంటున్నారు. జూన్ 14 జీవశాస్త్రవేత్త, వైద్యుడు అయిన కార్ల్ ల్యాండ్‌స్టైనర్ పుట్టినరోజు కూడా. ఆయనను ఆధునిక రక్త మార్పిడి స్థాపకుడు అని పిలుస్తారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం 2025 థీమ్ ప్రతి సంవత్సరం ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని ఒక ప్రత్యేక ఇతివృత్తంతో జరుపుకుంటారు. ఈ నేపథ్యంలో ఈ ఏడాది అంటే 2025 సంవత్సరానికి ఇతివృత్తం "రక్తం ఇవ్వండి, ఆశను ఇవ్వండి: కలిసి మనం అందరం ప్రాణాలను కాపాడుకుందాం". ఈ సంవత్సరం ఇతివృత్తం రక్తదానం ప్రాముఖ్యతను హైలైట్ చేస్తుంది.

**జగన్నాథునికి వేప పొడిని నైవేద్యంగా ఎందుకు సమర్పిస్తారో తెలుసా..**

ప్రపంచ రక్తదాతల దినోత్సవం ప్రాముఖ్యత రక్తదానానికి చాలా ప్రాముఖ్యత ఉంది. జూన్ 14 రక్తదాతలను గౌరవించడానికి అంకితం చేయబడింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం రక్తదానం గురించి అవగాహన పెంచి, రక్తదానం చేయమని ప్రజలను ప్రోత్సహిస్తుంది. రక్తదానం చేయడం వల్ల పేద ధనిక అనే తేడాలేకుండా ప్రమాదంలో ఉన్న వ్యక్తి ప్రాణాలను కాపాడవచ్చు. ఇక రక్త దానం చేయడం వలన అనేక ఆరోగ్య లాభాలు కూడా ఉన్నాయి. రక్తదానం ద్వారా శరీరంలో కొత్త రక్తకణాలు ఉత్పత్తి అవుతాయి. ఇది హృదయ ఆరోగ్యానికి మంచిది. రక్త దానం చేయడం కూడా ఒక సామాజిక బాధ్యత. ప్రమాదాలు, శస్త్రచికిత్సలు లేదా రక్తహీనతతో బాధపడుతున్నవారికి మీరు ఇచ్చే రక్తం ఒక వరం.

## అరటి పండు నల్లగా మారితే పారేస్తున్నారా?

# ఆగండి ప్రయోజనాలు తెలిస్తే షాక్ అవుతారు!

సాధారణంగా అరటిపండు అనగానే పచ్చిగా లేదా కొద్దిగా పండిన వాటిని తినడానికే చాలామంది ఇష్టపడతారు. కానీ, బాగా పండి, తొక్క నల్లగా మారిన అరటిపండ్లను పారేయడం చాలామంది చేస్తుంటారు. నిజానికి, నల్ల మచ్చలు ఏర్పడిన లేదా పూర్తిగా పండిన అరటిపండ్లు ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని మీకు తెలుసా? పోషకాలు నిండిన ఈ పండ్లు సులభంగా జీర్ణమవుతాయి. వీటిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఇప్పుడు ఒక లుక్కేద్దాం. పండిపోయిన అరటిపండ్లు తినడం సాధారణంగా మంచిదే, కొన్ని ప్రయోజనాలు కూడా ఉన్నాయి. అయితే, కొన్ని విషయాల్లో జాగ్రత్తగా ఉండాలి. పండిపోయిన అరటిపండ్లు పోషకాలు నిండినవే, చాలా సందర్భాలలో తినడానికి సురక్షితమైనవే. మీ ఆరోగ్య పరిస్థితిని బట్టి, ముఖ్యంగా మధుమేహం ఉన్నట్లయితే, ఎంత మోతాదులో తీసుకోవాలో చూసుకోవడం మంచిది. ఇలా మెత్తబడిన అరటిపండ్ల ప్రయోజనాలు, తినడం వల్ల కలిగే అనర్థాల గురించి తెలుసుకుందాం..

**సులభంగా జీర్ణం:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. దీనివల్ల జీర్ణం చేసుకోవడం చాలా సులభం. బలహీనమైన జీర్ణవ్యవస్థ ఉన్నవారికి ఇది మంచిది.

**యాంటీఆక్సిడెంట్లు అధికం:** బాగా పండిన అరటిపండ్లలో యాంటీఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి కణాల నష్టాన్ని నివారించడంలో సహాయపడతాయి, రోగనిరోధక శక్తిని పెంచుతాయి.

**గుండె ఆరోగ్యానికి మంచిది:** వీటిలో పొటాషియం, మెగ్నీషియం వంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్‌ను తగ్గించి, గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తాయి.

**మానసిక ప్రశాంతత:** పండిన అరటిపండ్లలో ట్రిప్టోఫాన్ అనే అమినో ఆమ్లం ఎక్కువగా ఉంటుంది. ఇది సెరోటోనిన్ ఉత్పత్తికి సహాయపడుతుంది, తద్వారా ఒత్తిడి, ఆందోళనలను తగ్గిస్తుంది, మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది.

**కండరాల నొప్పుల నుండి ఉపశమనం :** పొటాషియం అధికంగా ఉండటం వల్ల కండరాల నొప్పులు, తిమ్మిర్లను తగ్గించడంలో సహాయపడుతుంది.

**రొట్టెలు, స్మూతీలకు ఉత్తమం:** బాగా పండిన అరటిపండ్లు తీపిగా, మెత్తగా మారతాయి. ఇవి అరటిపండు బ్రెడ్, మఫిన్‌లు, స్మూతీలు వంటి వాటికి చాలా బాగుంటాయి. వాటి సహజ తీపి వల్ల అదనపు చక్కెర వేయాల్సిన అవసరం కూడా ఉండదు.



### ఎప్పుడు తినకూడదు/జాగ్రత్తలు:

**చక్కెర స్థాయిలు:** అరటిపండు పండిన కొద్దీ, దానిలోని పిండి పదార్థాలు చక్కెరగా మారతాయి. కాబట్టి, మధుమేహ వ్యాధిగ్రస్తులు లేదా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించుకోవాలనుకునే వారు బాగా పండిన అరటిపండ్లను పరిమితంగా తీసుకోవాలి లేదా వాటికి బదులుగా కొద్దిగా పచ్చిగా ఉన్న అరటిపండ్లను ఎంచుకోవడం మంచిది.

**బరువు తగ్గాలనుకునే వారికి:** బాగా పండిన అరటిపండ్లలో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది కాబట్టి, బరువు తగ్గాలనుకునే వారు వీటిని ఎక్కువగా తీసుకోకపోవడం మంచిది.

**వాసన/శిలీంధ్రం:** పండు పూర్తిగా నల్లగా మారి, పులిసిన వాసన వస్తే, జిగురుగా మారితే లేదా దానిపై శిలీంధ్రం (ఫంగస్/బూజు) కనిపిస్తే వాటిని తినకూడదు.

**లోపల నల్లగా ఉంటే :** తొక్క నల్లగా ఉన్నప్పటికీ, లోపలి గుజ్జు పూర్తిగా నల్లగా, మెత్తగా మారితే వాటిని పడేయడం మంచిది.

### పసుపు పొడిని ఇలా స్టోర్ చేయండి..


# మస్త్ రోజులు నిల్వ ఉంటది..!



వంటగదిలో మనం ప్రతిరోజూ ఉపయోగించే ముఖ్యమైన మసాలా దినుసుల్లో పసుపు పొడి ఒకటి. పసుపు రుచి, రంగుతో పాటు ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. అయితే పసుపు పొడిని ఎక్కువ రోజులు సురక్షితంగా నిల్వ చేయడం కొంచెం కష్టమైన పని. ఎందుకంటే సరిగ్గా నిల్వ చేయకపోతే దానిలో చిన్న పురుగులు, దోమలు వచ్చే అవకాశం ఉంటుంది. అందుకే పసుపు పొడిని తేమ లేని శుభ్రమైన పరిస్థితుల్లో నిల్వ చేయడం చాలా ముఖ్యం. పసుపు కేవలం వంటకాలకే పరిమితం కాదు. ఇది అనేక ఆరోగ్య లక్షణాలను కలిగి ఉంది. భారతీయ సంప్రదాయంలో పసుపు పవిత్రతకు చిహ్నంగా భావించబడుతుంది. ఇందులో ఉండే కర్క్యుమిన్ అనే సహజ పదార్థం శరీరానికి శక్తిని ఇస్తుంది.. దెబ్బలు, వాపులను తగ్గిస్తుంది. పసుపులోని యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు శరీరాన్ని టాక్సిన్ ల నుండి కాపాడతాయి. ఈ ప్రయోజనాలను పూర్తిగా పొందాలంటే పసుపు పొడిని సరిగ్గా నిల్వ చేయడం తప్పనిసరి. పసుపు పొడిని సురక్షితంగా నిల్వ చేసే మార్గాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలు.. పసుపు పొడిని గాలి చొరబడని సీసాలు లేదా డబ్బాలలో ఉంచాలి. ముఖ్యంగా గాజు సీసాలు ఉత్తమమైనవి. తేమ లేని ప్రదేశం.. పసుపు పొడి ఉంచే ప్రదేశం పూర్తిగా తేమ లేకుండా.. చలికాలంలో తడి పడే చోటు కాకుండా ఉండాలి. పొడి స్పూన్ వాడకం.. పసుపు పొడిని తీసేందుకు తడి లేని స్పూన్ ఉపయోగించాలి. తడి స్పూన్ వాడితే తేమ చేరి పురుగులు వచ్చే అవకాశం ఉంటుంది. చిన్న భాగాలుగా నిల్వ.. ఒకేసారి ఎక్కువ పసుపు పొడిని ఒకే డబ్బాలో ఉంచకుండా చిన్న చిన్న భాగాలుగా విడదీసి వాడటానికి వేర్వేరు డబ్బాలలో నిల్వ చేయడం మంచిది. కొత్తగా తీసిన పసుపు కొమ్ముల్లో మట్టితో కలిసిన చెదలు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని కొన్న వెంటనే శుభ్రంగా కడగాలి. ముందుగా ఒక బౌల్ నిండా నీటిలో వేసి బాగా కదిలిస్తూ చక్కగా కడగాలి మట్టి పూర్తిగా తొలగేలా చూడాలి. అనంతరం ఆ పసుపు తడి లేకుండా ఉండేలా స్పాంజ్ గానీ.. శుభ్రమైన కాటన్ గానీ ఉపయోగించి తుడవాలి. తడి పూర్తిగా పోయేంత వరకు వర్షంలో లేదా తేమ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ఉంచకూడదు. పసుపు పూర్తిగా ఆరిన తర్వాత వాటిని కాగితం టవల్ తో చుట్టాలి. తర్వాత గాలి చొరబడని ఏర్ టైట్ డబ్బాలో వేసి ఫ్రిజ్ లోని కూరగాయల విభాగంలో నిల్వ చేయాలి. అవసరమైతే ఆ తరువాత వాటిని చిన్న ముక్కలుగా కట్ చేసి జిప్ లాక్ కవర్ లో పెట్టి ఫ్రీజర్ లో కూడా భద్రపరచవచ్చు. ఇలా చేస్తే పసుపు ఎక్కువ రోజులు నాణ్యతతో ఉండే అవకాశం ఉంటుంది. పసుపు పొడి లాంటి మసాలా పదార్థాలను ఎప్పటికీ నేరుగా ఎండ తగిలే ప్రదేశాల్లో ఉంచకూడదు. ఎక్కువ వెలుతురు లేదా వేడి ఉన్న ప్రదేశాల్లో ఉంచితే పసుపు తన అసలైన లక్షణాలను కోల్పోతుంది. రంగు మారిపోవచ్చు, దుర్వాసన రావచ్చు. అందుకే పసుపు పొడిని చల్లగా నీడ ఉన్న ప్రదేశంలో ఉంచడం ఉత్తమం. ఈ సూచనలు పాటిస్తే మీరు ఇంట్లో ఉన్న పసుపు పొడిని.. అలాగే తాజా పసుపును నాణ్యత కోల్పోకుండా ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంచుకోవచ్చు. ఆరోగ్య ప్రయోజనాలు పొందడానికి ఇలా నిల్వ చేయడమే ఉత్తమమైన మార్గం.

### డయాబెటిస్‌తో బాధపడుతున్నారా..

# ఈ 6 పానీయాలను అస్సలు తాగకండి..



ఈ మధ్య కాలంలో చాలా మంది డయాబెటిస్‌తో బాధపడుతున్నారు. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు అందరూ ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అయితే, ఈ సమస్య ఉన్నవారు కొన్ని పానీయాలను తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. ఈ రోజుల్లో జీవనశైలి మారిపోవడం వల్ల చాలా మంది ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నారు. అందులో ముఖ్యమైనది డయాబెటిస్. చిన్న పిల్లలు మొదలుకుని పెద్దల వరకు చాలా మంది ఈ సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. మధుమేహం ఒకసారి వస్తే, అది శరీరాన్ని నెమ్మదిగా ప్రభావితం చేస్తుంది. కాబట్టి, ఇలాంటి వారు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవాలి. అంతేకాకుండా, కొన్ని పానీయాలు నివారించాలి. ఎందుకంటే ఇవి ఆరోగ్యంగా కనిపించవచ్చు కానీ డయాబెటిస్ ఉన్నవారికి ప్రమాదకరం. కాబట్టి, ఈ 6 పానీయాలను అస్సులు తాగకూడదని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..

**తీపిగా ఉన్న టీ :** రోజూ తాగే టీలో ఎక్కువ చక్కెర కలిపితే అది మధుమేహ ప్రమాదాన్ని పెంచుతుంది. పైగా టీలో ఉండే కెఫిన్ కూడా రక్తంలో చక్కెర స్థాయిని పెంచే ప్రమాదం ఉంటుంది. కాబట్టి, హెర్బల్ టీను మాత్రమే తాగడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

**ఆల్కహాల్ :** మధుమేహం ఉన్నవారు కొన్నిసార్లు మద్యం అప్పుడప్పుడు తాగితే ఏం అవుతుందులే అని అనుకుంటారు. కానీ మద్యంలో చక్కెరలు, కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉంటాయి. తరచుగా తాగితే కాలేయం బలహీనమవుతుంది. ఇది రక్తంలో చక్కెర నియంత్రణను దెబ్బతీసి డయాబెటిస్ రిస్క్‌ను పెంచుతుంది. కాబట్టి, ఆల్కహాల్ పూర్తిగా మానేయడం మంచిదని నిపుణులు చెబుతున్నారు.

**ఎనర్జీ డ్రింక్స్ :** ఎనర్జీ డ్రింక్స్ లో చక్కెర ఎక్కువగా ఉంటుంది. కాబట్టి, మధుమేహం ఉన్నవారు వీటిని తీసుకోవడం మంచిది కాదు. సహజ శక్తి కావాలంటే మంచి ఆహారం తీసుకోవడం ఉత్తమం.

**సోడాజి :** డయాబెటిస్ ఉన్న వారికి సోడా ప్రమాదకరం. ఎందుకంటే ఇందులో చక్కెర ఎక్కువగా ఉండేలా తయారు చేస్తారు. రోజూ సోడా తాగితే డయాబెటిస్ పెరిగే ప్రమాదం రెట్టింపు అవుతుంది. దానికంటే కొబ్బరినీరు, తాజా నిమ్మరసం తాగడం మంచిది.

**తీపిగా ఉన్న కాఫీ :** విప్డ్ క్రీమ్, స్వీట్ సిరప్ వేసిన కాఫీలు బయట స్టోర్లలో అందుబాటులో ఉంటున్నాయి. ఇవి రుచిగా ఉంటాయి కానీ ఎక్కువగా తాగితే మధుమేహం, మెటబాలిక్ సింద్రోమ్ వంటి సమస్యలు వస్తాయి. మంచి అలవాటు కోసం, తక్కువ చక్కెర కాఫీని తీసుకోండి.

**పండ్ల రసాలు :** తాజా పండ్ల రసాలు ఆరోగ్యంగా అనిపించవచ్చు కానీ.. వీటిలో ఫైబర్ తక్కువగా, చక్కెర ఎక్కువగా ఉంటుంది. ఇది రక్తంలో చక్కెరను వేగంగా పెంచుతుంది. కాబట్టి పండ్ల రసం కంటే నేరుగా తినడం మంచిది. డయాబెటిస్ ఉన్నవారు ఏదైనా తాగే ముందు ఆలోచించాలి. ఆరోగ్యంగా అనిపించిన, తీపిగా ఉండే పదార్థాలను జాగ్రత్తగా తీసుకోవాలి. సరైన జీవనశైలి, సరైన ఆహారం మధుమేహాన్ని పూర్తిగా నియంత్రించవచ్చు.


# దళిత లెదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కార్పొరేషన్ గా మార్చాలి...!

### పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డిని కలిసిన పులిగిళ్ల



**ప్రతినిధి కురుపాటి గణేష్ భువనగిరి మే 17 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ గాంధీభవన్లో కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఎమ్మెల్యే తూర్పు జగ్గారెడ్డిని గురువారం నాడు దళిత ఇండస్ట్రీయల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్య కలిసి లేదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కార్పొరేషన్ ను దళిత లెదర్ ఇండస్ట్రియల్ ప్రమోషన్ కార్పొరేషన్ గా మార్పు చేయాలని ముఖ్యమంత్రికి జగ్గారెడ్డి తరపున వినతిపత్రం అందజేశారు..దీనికి సానుకూలంగా స్పందించి జగ్గారెడ్డి సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి మాదిగ కార్పొరేషన్ ఏర్పాటు చేసే విధంగా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు..వారం రోజుల్లో సీఎంతో చర్చించడానికి మీ అందరూ కలిసి రావాలని కోరారు..తూర్పు జగ్గారెడ్డి సతీమణి నిర్మల ఇండస్ట్రియల్ కార్పొరేషన్ చైర్ పర్సన్ గా ఉన్నారు..ఈ సందర్భంగా దళిత ఇండస్ట్రీయల్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ పులిగిల్ల బాలయ్యను తూర్పు జగ్గారెడ్డి అభినందించారు...

# ఆడవాళ్లలోనే ఆ ముప్పు



పురుషులతో పోలిస్తే మహిళల్లో గుండెపోటు వచ్చే అవకాశం ఎక్కువని అనేక అధ్యయనాలు తేల్చాయి. అమెరికన్ హార్ట్ అసోసియేషన్‌తోపాటు యురోపియన్ సొసైటీ ఆఫ్ కార్డియాలజీ సంస్థ కూడా.. ఈ విషయాన్ని బలపరుస్తున్నాయి. ఆధునిక జీవనశైలి, చెడు ఆహారపు అలవాట్ల కారణంగా.. మహిళల్లో ఈ హృద్రోగ కేసులు పెరుగుతున్నాయి. వయసు పైబడటం, హార్మోన్ల ప్రభావం అతివల గుండెను బలహీనపరుస్తున్నాయి. అధిక రక్తపోటు, డయాబెటిస్ లాంటి దీర్ఘకాలిక రుగ్మతలు.. మహిళల్లో గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతున్నదట. రక్తంలో చక్కెర స్థాయులు పెరగడం వల్ల రక్త నాళాలు దెబ్బతింటాయి. ఫలితంగా రక్త సరఫరాలో ఆటంకం ఏర్పడి స్ట్రోక్ వచ్చే అవకాశం పెరుగుతుంది. 55 ఏళ్లు దాటినవాళ్లలో గుండెజబ్బుల ముప్పు ఎక్కువగా ఉంటున్నదట. మెనోపాజ్ సమయంలో వచ్చే హార్మోన్ మార్పుల వల్ల.. రక్తంలో చక్కెర స్థాయులు పెరుగుతాయి. ఈస్ట్రోజన్ హార్మోన్ లెవెల్స్ తగ్గడం కూడా.. రక్తనాళాల్లో వాపు, అధిక రక్తపోటుకు కారణం అవుతుంది. ఇక.. పురుషులతో పోలిస్తే మహిళల రక్త ధమనులు ఇరుకుగా ఉంటాయట. ఫలితంగా వారిలో బీపీ పెరిగి.. గుండెపోటుకు దారి తీస్తుంది. వీటితోపాటు ఊబకాయం, మానసిక ఒత్తిడి, నిరాశ వంటివి కూడా ఆడవాళ్లలో హార్ట్ ఎటాక్స్ రావడానికి కారణం అవుతున్నాయి. అలాగే బ్రోకెన్ హార్ట్ సిండ్రోమ్, గర్భధారణ సమస్యలు లాంటి పరిస్థితులు కూడా.. గుండె జబ్బుల ప్రమాదానికి దోహదం చేస్తున్నాయి.

**లక్షణాలు వేరుగా..**

పురుషులతో పోలిస్తే.. మహిళల్లో గుండెపోటు లక్షణాలు వేరుగా ఉంటున్నాయని హృద్రోగ నిపుణులు అంటున్నారు. సాధారణంగా ఛాతీలో నొప్పి, శ్వాస ఆడకపోవడం, వికారం, తల తిరగడం, చలి చెమటలు పట్టడం.. కామన్‌గా కనిపించే లక్షణాలు. వీటితోపాటు ఆడవాళ్లలో మెడ, దవడ, గొంతు, కడుపుతోపాటు వీపుసహా వివిధ భాగాల్లో నొప్పిలాంటి లక్షణాలు ఉంటున్నాయట. వాంతులు, వికారం వంటివీ కనిపిస్తున్నాయట. అందుకే, ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచిస్తున్నారు.

# అధిక బరువును తగ్గించే సూపర్ ఫుడ్స్ ఇవి తప్పక తినండి



అధిక బరువును తగ్గించుకునేందుకు చాలా మంది అనేక రకాలుగా ప్రయత్నిస్తుంటారు. కానీ బరువు తగ్గలేకపోతుంటారు. బరువు తగ్గడం కోసం డైట్ పాటించడం, యోగా లేదా వ్యాయామం చేయడం వంటివి చేస్తుంటారు. అయితే కొందరు ఎంత చేసినా బరువు తగ్గడం లేదని వాపోతుంటారు. కానీ అలాంటి వారు ఇప్పుడు చెప్పబోయే పలు ఆహారాలను తరచూ తింటుంటే దాంతో బరువు తగ్గడం తేలికవుతుంది. ఈ ఆహారాలు మీ శరీర మెటబాలిజంను పెంచుతాయి. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చవుతాయి. ఫలితంగా శరీరంలో ఉండే కొవ్వు కరుగుతుంది. ఇక అధిక బరువును తగ్గించే ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. రాత్రి పూట నీటిలో ఖర్జూరాలను నానబెట్టాలి. గుప్పెడు మోతాదులో తీసుకుని నానబెట్టి మరుసటి రోజు ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తినాలి. ఇలా ఖర్జూరాలను ఉదయమే తింటుంటే శక్తి లభించడమే కాదు మెటబాలిజం కూడా పెరుగుతుంది. దీంతో క్యాలరీలు వేగంగా ఖర్చయి బరువు తగ్గుతారు. ఉదయం ఖర్జూరాలను తినడం వల్ల బరువు తగ్గవచ్చు. అధిక బరువు తగ్గాలనుకునే వారికి ఖర్జూరాలు ఎంతో మేలు చేస్తాయి. అలాగే ఇవి శరీరంలో వేడిని పెంచుతాయి కనుక చలికాలం తింటే శరీరాన్ని వెచ్చగా ఉంచుకోవచ్చు. అధిక బరువును తగ్గించడంలో బాదంపప్పు, వాల్ నట్స్ కూడా ఎంతో మేలు చేస్తాయి. బాదంపప్పు, వాల్ నట్స్‌లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు ఉంటాయి. ఇవి అనేక రకాలుగా మనకు ఉపయోగపడుతాయి. శరీర మెటబాలిజంను పెంచి అధిక బరువును తగ్గిస్తాయి. కంటి చూపును మెరుగు పరుస్తాయి. కనుక బాదం పప్పు లేదా వాల్ నట్స్‌ను గుప్పెడు మోతాదులో తీసుకుని రాత్రి పూట నానబెట్టి మరుసటి రోజు ఉదయం తినాలి. ఇలా రోజూ తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. ఈ సీజన్‌లో మనకు చిలగడదుంపలు కూడా అధికంగానే లభిస్తాయి. ఇతర దుంపలకు ఇది పూర్తిగా భిన్నమైందని చెప్పవచ్చు. ఇతర దుంపలు బరువును పెంచుతాయి. కానీ చిలగడదుంపలు బరువును తగ్గిస్తాయి. ఎందుకంటే ఈ దుంపల్లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది బరువును తగ్గించడంలో సహాయం చేస్తుంది. అలాగే అటుకులతో చేసిన ఆహారం తింటున్నా కూడా బరువు తగ్గవచ్చు. ఇవి తేలిగ్గా జీర్ణమవుతాయి. వీటిల్లో ఉండే ఫైబర్ బరువును తగ్గించేందుకు సహాయం చేస్తుంది. నిమ్మజాతికి చెందిన పండ్లను తినడం వల్ల కూడా అధిక బరువును తగ్గించుకోవచ్చు. ఇలా పలు రకాల ఆహారాలను ఈ సీజన్‌లో తీసుకుంటే బరువును తగ్గించుకోవడం ఎంత మాత్రం కష్టం కాదు. చాలా సులభంగానే కొవ్వును కరిగించుకోవచ్చు.

# విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు ఓ పెట్టుబడి: రేవంత్ రెడ్డి





తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ స్కూళ్లతోపాటు సంక్షేమ హాస్టళ్లు, గురుకుల పాఠశాలల్లో కామన్ డైట్ మెనూ ప్రారంభించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. రంగారెడ్డి జిల్లా చిలుకూరులో స్కూళ్లు, హాస్టల్స్‌లో కామన్ డైట్ ప్రారంభించిన తెలంగాణ సీఎం కీలక వ్యాఖ్యలు చేశారు. గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు సీఎం రేవంత్ ప్రకటించారు. ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేదని, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తొలిసారి సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారని సీఎం గుర్తు చేశారు. సర్వేల్‌లో చదివిన అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదన్న సీఎం రేవంత్, డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలి. విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై ఫోకస్ పెట్టింది తెలంగాణ ప్రభుత్వం. తనిఖీల పేరుతో ఇవాళ హాస్టల్స్ బాటపట్టింది. ముఖ్యమంత్రి, మంత్రులతోపాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టారు. విద్యార్థులతో మాట్లాడి.. వాళ్లతో కలిసి భోజనాలు చేశారు. రంగారెడ్డి జిల్లా చిల్కూర్‌లో సోషల్? వెల్ఫేర్ ?రెసిడెన్షియల్ ?స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు,హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ఇకపై ప్రతినెలా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు గురుకులాలు, హాస్టల్స్‌ను విధిగా పరిశీలిస్తారని సీఎం స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే, విద్యార్థుల్లో స్కిల్స్ కోసం టాటాగ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగానే 75 ఐటీఐలను ఏటీసీలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సీఎం ప్రకటించారు. ఐటీఐలో చేరితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం కల్పిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అటు ఉమ్మడి ఖమ్మం జిల్లా బోనకల్‌లో బీసీ గురుకుల పాఠశాలను సందర్శించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. విద్యార్థులతో మాట్లాడి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్‌లోని గిరిజన వెల్ఫేర్ ఆశ్రమ పాఠశాలలో పిల్లలతో కలిసి భోజనం చేశారు మంత్రి సీతక్క. అనంతరం, మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనాల్లో క్వాలిటీ తగ్గితే సహించేది లేదని.. నిర్లక్ష్యంగా వ్యవహరించే ఉద్యోగులను సర్వీస్ నుంచి తొలగిస్తామని హెచ్చరించారు.

# నమ్మిన ప్రజలను నట్టేట ముంచి పండుగలా!



ఓ ఊరిలో పాముకాటుతో ఒకాయన చనిపోయాడట. కొందరు సావు కాడికిపోయి.. 'పాము ఏడ కరిచింది? కన్ను కింద కరిచిందా.. ఇంకా నయం కన్ను మీద కరవలేదు. కన్నుపోతుండె' అని వారు అన్నరట. మనిషే సచ్చిపోయిండు. ఇక పాము ఏడ కరిస్తే ఏంది? ఆడ కరిస్తే కన్ను పోతుండె.. ఈడ కరిస్తే కాలుపోతుండె అనడంలో అర్థం ఉందా? కేసీఆర్ అప్పట్లో చెప్పే ఈ కథ లెక్కనే ఉన్నది కాంగ్రెస్ పాలకుల పనితీరు. ఇంకా చెప్పాలంటే సంపినోడే సావుకాడికి పోయి సావు డప్పు కొట్టినట్టు ఉంది. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచీ పాలమూరును నిర్లక్ష్యం చేసిందే కాంగ్రెస్ పార్టీ. పక్కనే కృష్ణా నది ప్రవహిస్తున్నా సాగు నీళ్లు అందించలేని అసమర్థత కాంగ్రెస్ పాలకులది. ఉమ్మడి ఏపీని 40 ఏండ్లకు పైగా పాలించిన కాంగ్రెస్ పార్టీ.. ప్రాజెక్టులు నిర్మించి పాలమూరుకు నీళ్లివ్వలేకపోయింది. ఏటికేడు ప్రాజెక్టుల నిర్మాణాన్ని సాగదీసే చరిత్ర ఉన్న హస్తం పాలకులు నేడు పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయలేకపోతున్నారు. నాటి కాంగ్రెస్ పాలకుల చేతకాని పాలనే పాలమూరుకు వలసల జిల్లా అనే పేరు తెచ్చిపెట్టింది. నేటి పాలకులు కూడా అదే బాటలో నడుస్తున్నారు. అంతేకాదు, 'పాలమూరు మాదిగలు డప్పులు కొట్టాలె.. మనది మాదిగల జిల్లా' అంటూ ముఖ్యమంత్రి వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారు. ఇదిలా ఉంటే.. ఎన్ని జన్మలెత్తినా కాంగ్రెస్ పార్టీ పాలమూరుకు చేసిన అన్యాయానికి ప్రాయశ్చిత్తం లభించదు. సకలజనుల వనరులను సర్వనాశనం చేసి, జలహారతులిచ్చి 'మా నీళ్లు తీసుకుపోండి' అని నీళ్ల దోపిడీకి సహకరించిన పార్టీ మళ్లీ అందలమెక్కడం మన ఖర్మ. నాటి పరాయి పాలనలో జరిగిన విధ్వంసాన్ని రూపుమాపి, జల వనరులు సృష్టించిన మనీషి కేసీఆర్. సాగు, తాగునీరు అందించడమే కాకుండా రైతుబంధు ఇచ్చి రైతన్నల మోములో చిరునవ్వులు పూయించింది కేసీఆర్ సర్కార్. కేసీఆర్ హయాంలో పాలమూరు జిల్లా వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో గ్రామ దేవతలను కొలుస్తూ దాదాపు 40 ఏండ్ల తర్వాత పెద్దావర పండుగను రైతాంగం ఘనంగా జరుపుకొన్నది. ఆ సంబరాలు ఎంతో కాలం ఉండవంటూ మార్పు అనే పేరుతో వచ్చిన కాంగ్రెస్ సకల విధ్వంసాలు సృష్టిస్తున్నది. ఆనాటి రోజులు తెస్తామని చెప్పినట్టే నాటి నిర్లక్ష్యపు పాలన మళ్లీ తీసుకొచ్చింది నయవంచక కాంగ్రెస్. తాను పాలమూరు బిడ్డనని, పాలమూరు– రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తెస్తానని చెప్పి ఉన్న ప్రాజెక్టును పడావు పెట్టిన్రు. అంతేకాదు, నారాయణపేట– కొడంగల్ ప్రాజెక్టు పేరుతో సగం పాలమూరును మళ్లీ ఎడారి చేసే ప్రయత్నం చేస్తున్నారు. రైతాంగాన్ని సకల విధాలుగా ధ్వంసం చేసి రైతు పండుగలంటూ హడావుడి చేస్తున్నారు. అసలెందుకు రైతు పండుగలు జరుపుతున్నట్టు? పచ్చబడ్డ పాలమూరును ఎండబెట్టినందుకా? జాతీయ హోదా తీసుకొస్తానని చెప్పి ప్రాజెక్టును పడావు పెట్టినందుకా? రైతు భరోసా ఇస్తనని చెప్పి కనీసం రైతుబంధు ఇవ్వలేకపోతున్నందుకా? బోనస్‌ను బోగస్ చేసినందుకా? పాలమూరు బిడ్డకు ఒకింత ప్రేమ ఎక్కువ ఉంటదని నమ్మిన ప్రజలను నట్టేట ముంచినందుకా? పండుగలను దండుగ చేసి ప్రచార ఆర్భాటాల కోసం పండుగలు చేస్తే నమ్మే పరిస్థితిలో ప్రజలు లేరు. పుట్టిన గడ్డకు సేవ చేసే అవకాశం కోసం చాలామంది ఎదురుచూస్తుంటారు. కానీ, పాలమూరు బిడ్డ మాత్రం వచ్చిన అవకాశాన్ని కృష్ణానది పాల్జేశారు. ఈ ఏడాదికాలంలో పాలమూరుకు ఒరిగిందేమిటి? ఇప్పటికైనా ప్రచార ఆర్భాటాలు మానుకొని, పాలనపై దృష్టిపెడితే కనీసం పాలమూరు ఆత్మగౌరవాన్ని నిలబెట్టినవారు అవుతారు.

# నచ్చినోళ్లపైనే దోమల దాడి



రాజమౌళి సినిమాలో.. విలన్‌ను టార్గెట్ చేసిన 'ఈగ'ను తెగ ఎంజాయ్ చేశాం! ఆ 'ఈగ'కు మేమేం తక్కువ కాదంటున్నాయి దోమలు. నలుగురిలో ఒకరిని టార్గెట్ చేయడం వాటికి సరదా! రక్తం రుచి నచ్చితే.. ఎంత అదరగొట్టినా అవి బెదరవు. మన శరీరం నుంచి వెలువడే వాసనలు దోమలకు స్వాగత గీతికలు అవుతాయి. అపరిశుభ్రతే వాటికి మన శరీరంపై దాడిచేసేలా ప్రోత్సహిస్తాయి. అందుకే, ఒకేచోట నలుగురు ఉన్నా.. దోమలు అందరినీ ఒకేలా కుట్టవు. ఒకరిద్దరిపైనే తెగ దాడి చేస్తుంటాయి.

**వాసనలు పసిగట్టి..**

ఒక్కొక్కరి నుంచి వచ్చే చెమటను బట్టి వారి చర్మం వాసన ఒక్కోరకంగా ఉంటుంది. వీటిని బట్టికూడా దోమలు ఆకర్షితమవుతాయి. శరీరం ఎక్కువగా చెమట పడితే.. చర్మంపై ఉండే బ్యాక్టీరియా యాక్టివేట్ అవుతుంది. అది కార్బాక్సిలిక్ యాసిడ్‌ను విడుదల చేస్తుంది. ఈ యాసిడ్ దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుందని పలు అధ్యయనాల్లో తేలింది. కాబట్టి, వ్యాయామం, శారీరక శ్రమ ఎక్కువగా చేసిన తర్వాత స్నానం చేయడం అవసరం. దీనివల్ల శరీరం శుభ్రపడి, చెమట వాసన తగ్గి.. దోమలు దరిచేరే అవకాశాలు తగ్గుతాయి.

**బ్లడ్ గ్రూప్‌ను బట్టి..**

వాటికి నచ్చిన బ్లడ్‌గ్రూప్ ఉన్నవారినే దోమలు ఎక్కువగా కుడతాయని అమెరికన్ జర్నల్ ఆఫ్ ఎంటమాలజీ నిర్వహించిన ఓ అధ్యయనం తేల్చింది. ఓ పాజిటివ్, ఓ నెగటివ్ బ్లడ్‌గ్రూప్ వ్యక్తులనే దోమలు ఎక్కువగా కుడతాయట. ఆ తర్వాతి స్థానం.. ఏ బ్లడ్ గ్రూప్ వ్యక్తులది. ఈ మూడు బ్లడ్ గ్రూప్‌లు ఉన్నవారితో పోలిస్తే.. మిగతా వారికి దోమల బెడద కాస్త తక్కువగానే ఉంటుందట. అందుకే.. ఓ, ఏ బ్లడ్ గ్రూప్ ఉన్నవారు దోమల నుంచి తప్పించుకోవడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. 'చలి'తోపాటే దోమలూ విజృంభిస్తాయి. చర్మాన్ని సూదుల్లా గుచ్చి.. రక్తాన్ని పీల్చేస్తుంటాయి. లేనిపోని అనారోగ్యాలకు గురిచేస్తుంటాయి. దోమల్లో 3,500 కన్నా ఎక్కువ జాతులున్నా.. కేవలం ఆడ దోమలు మాత్రమే మనిషిని కుడతాయి. ఎందుకంటే.. ఆడ దోమల్లో గుడ్లు ఎదగాలంటే.. ప్రోటీన్లు అవసరం అవుతాయి. అవి మనిషి రక్తం నుంచే లభిస్తాయి. ఇక్కడ గమనించాల్సిన విషయం ఏమిటంటే.. దోమలు కొందరినే టార్గెట్ చేసి వారినే ఎక్కువగా కుడుతుంటాయి. ఇందుకు ప్రత్యేక కారణాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**కాక్‌టెయిల్ రుచి మరిగి..**

మనిషి మనిషికీ శరీరతత్వంలో కొన్నిమార్పులు కనిపిస్తాయి. శరీరం నుంచి వెలువడే వాసనలు, ఉష్ణోగ్రతలు వేర్వేరుగా ఉంటాయి. వీటితోపాటు వాళ్లు వేసుకునే దుస్తుల రంగులను బట్టికూడా దోమలు మనుషులను టార్గెట్‌గా చేసుకుంటాయని సెయింట్ లూయిస్ (అమెరికా)లోని ట్రైసన్ రీసెర్చ్ సెంటర్ పరిశోధకులు చెబుతున్నారు. కొన్నిజాతుల దోమలు ఈ విషయంలో ఆచితూచి వ్యవహరిస్తాయట! వాటి ప్రవర్తన కూడా చాలా వింతగా ఉంటుందని పరిశోధకులు తేల్చారు. మనిషి చర్మం.. కొన్ని రసాయనాలతో కూడిన ప్రత్యేకమైన కాక్‌టెయిల్‌ను వాయు రూపంలో అతి స్వల్పంగా బయటికి విడుదల చేస్తుందట. ఈ కాక్‌టెయిల్ వాసన భిన్నంగా ఉన్నవారి వైపు దోమలు ఎక్కువగా ఆకర్షితం అవుతుంటాయట.

**కార్బన్ డయాక్సైడ్‌తో జాడ..**

మనిషి శ్వాస ద్వారా బయటికి వదిలే కార్బన్ డయాక్సైడ్ కణాలు.. దోమలను ఎక్కువగా ఆకర్షిస్తాయి. వీటిద్వారా 30 అడుగుల దూరం నుంచే.. దోమలు మనిషి జాడను గుర్తిస్తాయి. అంతేకాదు.. కార్బన్ డయాక్సైడ్ విడుదలయ్యే రేటును బట్టికూడా ఆకర్షణ ఆధారపడి ఉంటుందట. గర్భిణులు, వ్యాయామాలు ఎక్కువగా చేసేవారు, జీవక్రియ రేట్లు అధికంగా ఉండేవారి నుంచి ఎక్కువ మొత్తంలో కార్బన్ డయాక్సైడ్ విడుదల అవుతుంటుంది. అందుకే.. వారిని దోమలు ఎక్కువగా కుట్టే అవకాశం ఉంటుంది.

**ముదురు రంగులేస్తే.. మూడినట్టే!**

ఓ అధ్యయనం ప్రకారం.. నారింజ, ఎరుపు రంగుల తరంగ దైర్ఘ్యాలకు దోమలు ఎక్కువ ఆకర్షితం అవుతుంటాయని తేలింది. దోమలకు స్పష్టమైన చూపు ఉండదనీ, అందుకే కొన్ని ప్రత్యేక రంగులను మాత్రమే అవి గుర్తించగలుగుతాయని నిపుణులు చెబుతున్నారు. అందుకే, లేత రంగుల దుస్తులను ధరిస్తే.. దోమల బెడద నుంచి తప్పించు కోవచ్చని సూచిస్తున్నారు

**వేడివేడిగా..**

దోమలు వేడి వాతావరణాన్ని ఇష్టపడతాయి. మనిషి శరీర ఉష్ణోగ్రతను బట్టికూడా వారిని కుట్టాలా? వద్దా? అనేది దోమలు నిర్ణయించుకుంటాయట. ఇక సువాసనలు వెదజల్లే సబ్బులు వాడేవాళ్లను కూడా దోమలు ఎక్కువగా కుడుతాయి. ఆ సబ్బుల్లోని సువాసనల ప్రభావం.. చర్మంపై చాలాసేపటి వరకు ఉంటుంది. అది దోమలను ఎక్కువగా ఆకర్షిస్తుంది. అందుకే.. చలికాలంలో అలాంటి సబ్బులను వాడకుండా ఉంటే మంచిదని ఆరోగ్య నిపుణులు సలహా ఇస్తున్నారు.

# రాజస్థాన్?లో ఈ ప్రదేశాలు ఔరా అనిపిస్తాయి ఒక్కసారైన చూడాలి



దేశంలో అత్యధిక వేడి ప్రాంతం రాజస్థాన్.. థార్ ఎడారి లో ఉన్న ఈ ప్రాంతం అత్యంత ఉష్ణోగ్రత కలిగి అయినప్పటికీ.. రాజస్థాన్ సహజ సౌందర్యం చాలా మంది ప్రయాణికులను ఆకర్షిస్తుంది. రాజస్థాన్‌లోని కొన్ని ప్రదేశాలు వర్షాకాలం లేదా శీతాకాలంలో మరింత అందంగా మారుతాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం రండి. మౌంట్ అబూ: రాజస్థాన్‌లోని మౌంట్ అబూ రాష్ట్రంలోని ఆకర్షణీయమైన ప్రదేశం. ఈ ప్రదేశము హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం ఎల్లవేళలా పచ్చదనం ఉన్నప్పటికీ, వర్షాకాలంలో ఈ ప్రదేశం మరింత అందంగా కనిపిస్తుంది.

మౌంట్ అబూ: రాజస్థాన్‌లోని మౌంట్ అబూ రాష్ట్రంలోని ఆకర్షణీయమైన ప్రదేశం. ఈ ప్రదేశము హనీమూన్ డెస్టినేషన్‌గా కూడా పరిగణించబడుతుంది. ఈ ప్రదేశం ఎల్లవేళలా పచ్చదనం ఉన్నప్పటికీ, వర్షాకాలంలో ఈ ప్రదేశం మరింత అందంగా కనిపిస్తుంది.

1 / 5

భంగర్ కోట: చిన్న పర్వతాల మధ్య ఉన్న భంగర్ కోట వర్షం కారణంగా పచ్చదనంతో కనుల విందు చేస్తుంది. దెయ్యాల కోటగా గుర్తింపు పొందిన ఈ కోట అందాలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

భంగర్ కోట: చిన్న పర్వతాల మధ్య ఉన్న భంగర్ కోట వర్షం కారణంగా పచ్చదనంతో కనుల విందు చేస్తుంది. దెయ్యాల కోటగా గుర్తింపు పొందిన ఈ కోట అందాలు చాలా ఆకర్షణీయంగా ఉంటాయి.

2 / 5

ఉదయపూర్ సిటీ: అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్న ఉదయపూర్ రాచరిక శైలికే కాకుండా పచ్చదనానికి కూడా పేరుగాంచింది. ఉదయపూర్‌లో అనేక పర్వతాలు ఉన్నాయి. వర్షాకాలం తర్వాత వాటి అందం మరింత పెరుగుతుంది.

ఉదయపూర్ సిటీ: అనేక చారిత్రాత్మక కట్టడాలు ఉన్న ఉదయపూర్ రాచరిక శైలికే కాకుండా పచ్చదనానికి కూడా పేరుగాంచింది. ఉదయపూర్‌లో అనేక పర్వతాలు ఉన్నాయి. వర్షాకాలం తర్వాత వాటి అందం మరింత పెరుగుతుంది.

3 / 5


జైపూర్ సిటీ: రాజస్థాన్‌లో చూడదగ్గ ప్రదేశాల విషయానికి వస్తే, జైపూర్ నగరాన్ని బెస్ట్ ఎంపిక. దీనిని పింక్ సిటీ అని కూడా పిలుస్తారు. జైపూర్‌లోని అంబర్ ఫోర్ట్‌తో సహా అనేక చారిత్రక ప్రదేశాల అందాలను పర్యాటకులు ఇష్టపడతారు.

జైపూర్ సిటీ: రాజస్థాన్‌లో చూడదగ్గ ప్రదేశాల విషయానికి వస్తే, జైపూర్ నగరాన్ని బెస్ట్ ఎంపిక. దీనిని పింక్ సిటీ అని కూడా పిలుస్తారు. జైపూర్‌లోని అంబర్ ఫోర్ట్‌తో సహా అనేక చారిత్రక ప్రదేశాల అందాలను పర్యాటకులు ఇష్టపడతారు.

4 / 5

జాలోర్: దీన్ని సిటీ అఫ్ గ్రానైట్ అండ్ గ్రాండ్యుర్ అని పిలుస్తారు. జలోర్ కోటలోని 'టోప్ ఖానా' లేదా ఫిరంగి ఫౌండ్రీ జలోర్‌లోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ నగరం దాదాపు 900 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సుంధ మాత ఆలయానికి కూడా ప్రసిద్ధి చెందింది మరియు దేవత చాముండ దేవి భక్తులకు పవిత్రమైనది.

జాలోర్: దీన్ని సిటీ అఫ్ గ్రానైట్ అండ్ గ్రాండ్యుర్ అని పిలుస్తారు. జలోర్ కోటలోని 'టోప్ ఖానా' లేదా ఫిరంగి ఫౌండ్రీ జలోర్‌లోని ప్రముఖ పర్యాటక ఆకర్షణ. ఈ నగరం దాదాపు 900 సంవత్సరాల క్రితం నిర్మించబడిన సుంధ మాత ఆలయానికి కూడా ప్రసిద్ధి చెందింది మరియు దేవత చాముండ దేవి భక్తులకు పవిత్రమైనది.







## దిగొచ్చిన బంగారం తులంపై రూ.1,400 తగ్గిన ధర



బంగారం ధరలు భారీగా తగ్గాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గుచూపడంతో పుత్తడి ధర మళ్లీ 80 వేల దిగువకు పడిపోయింది. దీనికి తోడు అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతో శుక్రవారం ఒకేరోజు తులం పుత్తడి రూ.1,400 తగ్గి రూ.79,500కి దిగొచ్చింది. అంతకుముందు రోజు ఇది రూ.80,900గా ఉన్నది. ఇటు హైదరాబాద్‌లోనూ 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.600 తగ్గి రూ.78,870కి దిగిరాగా, 22 క్యారెట్ ధర రూ.550 తగ్గి రూ.72,300కి దిగొచ్చింది.

**భారీగా తగ్గిన వెండి...**

వెండి ధరలు భారీగా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ పడిపోవడంతో కిలో రూ.4,200 తగ్గి రూ.92, 800గా నమోదైంది. హైదరాబాద్‌లోనూ రూ. 3,000 తగ్గి రూ.1,01,000గా నమోదైంది.

## సాయి లైఫ్ ఐపీవో అదుర్స్




సాయి లైఫ్ సైన్సెస్ ఐపీవోకి పెట్టుబడిదారుల నుంచి విశేష స్పందన లభించింది. కంపెనీ జారీ చేసిన షేర్ల కంటే 10 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. రిటైల్ ఇన్వెస్టర్లు ఎగబడి కొనుగోళ్లు జరిపారు. 3,88,29,848 షేర్లకుగాను 39,85,59, 690 షేర్ల బిడ్డింగ్ దాఖలయ్యాయి. వీటిలో క్వాలిఫైడ్ ఇనిస్టిట్యూషనల్ బయ్యర్ల కోసం జారీ చేసిన షేర్లకు 31 రెట్లు అధికంగా బిడ్డింగ్‌లు రాగా, నాన్-ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల 4.92 రెట్లు, రిటైల్ ఇండివిజల్ ఇన్వెస్టర్లు 1.37 రెట్లు అధిక బిడ్డింగ్‌లు వచ్చాయి. షేరు ధరల శ్రేణి రూ.522-549గా నిర్ణయించింది. ప్రమోటర్లు, ఇన్వెస్టర్ షేరుహోల్డర్లు, ఇతర షేరు హోల్డర్లకు చెందిన 3.82 కోట్ల ఈక్విటీ షేర్లను ఆఫర్ ఫర్ సేల్ రూట్‌లో విక్రయించడం ద్వారా రూ.2,092 కోట్లు నిధులను సమీకరించనున్న సంస్థ..తాజా ఈక్విటీ షేర్ల జారీ చేయడంతో మరో రూ.950 కోట్లు సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకున్నది.

## మొబిక్విక్ ఐపీఓకు అనూహ్య స్పందన 119 రెట్లు బిడ్లు దాఖలు




ప్రముఖ ఫిన్ టెక్ కంపెనీ మొబిక్విక్ ఐపీఓ 119.38 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. మూడు రోజుల పాటు జరిగిన సబ్‌స్క్రిప్షన్‌లో ఇన్వెస్టర్లు భారీగా పాల్గొన్నారు. బుధవారం నుంచి ప్రారంభమైన ఐపీఓ ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని మొబిక్విక్ లక్ష్యంగా పెట్టుకుంది. 1,18,71,696 షేర్లకు గాను 1,41.72,65,686 బిడ్లు దాఖలయ్యాయని ఎన్ఎస్ఈ గణాంకాలు చెబుతున్నాయి. రిటైల్ ఇన్‌డివిడ్యుయల్ ఇన్వెస్టర్లు (ఆర్ఐఐ) 134.67 రెట్లు సబ్ స్క్రిప్షన్లు దాఖలు చేస్తే, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల నుంచి 119.50 రెట్ల బిడ్లు దాఖలయ్యాయి. నాన్ %-% ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లు 10.8.95 రెట్లు సబ్ స్క్రిప్షన్లు సమర్పించారు. అంతకు ముందు మంగళవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి మొబిక్విక్ సంస్థకు రూ.257 కోట్ల నిధులు లభించాయి. మొబిక్విక్ ఐపీఓలో సంస్థ షేర్ విలువ రూ.265-272గా ఖరారు చేసింది. తాజాగా ఈక్విటీ షేర్లు జారీ చేయడం ద్వారా రూ.572 కోట్ల నిధులు సేకరించాలని లక్ష్యంగా పెట్టుకున్న మొబిక్విక్ ఐపీఓకు వెళ్లడం రెండోసారి. గతంలో 2021 జూలైలో ఐపీఓకు వెళ్లాలని నిర్ణయించుకున్నా, అననుకూల మార్కెట్ పరిస్థితుల వల్ల వెనక్కు తగ్గింది. 2021 జూలైలో రూ.1,900 కోట్ల నిధుల సేకరణ లక్ష్యంతో ఐపీఓ ప్రతిపాదనలు సమర్పించినా, గత జనవరిలో సెబీకి సమర్పించిన డ్రాఫ్ట్ ముసాయిదా ప్రకారం రూ.700 కోట్ల నుంచి రూ.572 కోట్లకు కుదించింది. బిపిన్ ప్రీత్ సింగ్, ఉపాసన టకూలు మొబిక్విక్ యాప్ స్థాపించారు. డిజిటల్ క్రెడిట్‌లో ఫైనాన్సియల్ ప్రొడక్ట్స్, ఇన్వెస్ట్ మెంట్స్, ఇన్సూరెన్స్ రంగాల్లో మొబిక్విక్ సేవలందిస్తోంది. మొబిక్విక్ ఐపీఓ లీడ్ మేనేజర్లుగా ఎస్బీఐ క్యాపిటల్ మార్కెట్స్, డీఏఎం క్యాపిటల్ అడ్వైజర్స్ వ్యవహరించాయి. త్వరలో బీఎస్ఈ, ఎన్ఎస్ఈల్లో మొబిక్విక్ షేర్లు లిస్ట్ అవుతాయి.

## ట్రిలియన్ డాలర్ల ఎకానమీయే లక్ష్యం: మంత్రి శ్రీధర్‌బాబు



రానున్న పదేండ్లలో తెలంగాణను ట్రిలియన్ డాలర్ల (రూ. 84 లక్షల కోట్లు) ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ప్రకటించారు. ఏఐ, సెమీ కండక్టర్ల ఉత్పత్తి, క్వాంటమ్ కంప్యూటింగ్ రంగాలు ఈ అసాధారణ ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తులుగా మారనున్నాయని విశ్లేషించారు. ఏఐలో దిగ్గజ కంపెనీ ఫెనామ్ శుక్రవారం హైటెక్‌సిటీలో నిర్వహించిన 'ఐయామ్ ఫెనామ్ ఇండియా' సదస్సు ముగింపు కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ ద్వారా భవిష్యత్‌లో నిపుణులైన మానవ వనరులను అందిస్తామని మంత్రి వెల్లడించారు.

# -1,207 నుంచి ం924 వరకు

### తీవ్ర ఒడిదొడుకుల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు
### లాభనష్టాల మధ్య ఊగిసలాడిన సూచీలు
### చివరకు సెన్సెక్స్ 843, నిఫ్టీ 220 పాయింట్లు వృద్ధి



దేశీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం తీవ్ర ఒడిదొడుకులకు లోనయ్యాయి. సూచీలు లాభనష్టాల మధ్య ఊగిసలాడాయి. ఉదయం భారీగా నష్టాలు ఎదురవగా, ఆఖర్లో తేరుకుని లాభపడ్డాయి. అమ్మకాల ఒత్తిడితో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ ఉదయం ఏకంగా 1,207.14 పాయింట్లు పడిపోయింది. అయితే ఆ తర్వాత మదుపరుల నుంచి లభించిన కొనుగోళ్ల మద్దతుతో కోలుకున్నది. ఈ క్రమంలోనే 843.16 పాయింట్లు లేదా 1.04 శాతం పుంజుకొని 82,133.12 వద్ద స్థిరపడింది. ఒకానొక దశలోనైతే 923.96 పాయింట్లు లేదా 1.13 శాతం ఎగబాకడం గమనార్హం. ఇక నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా ఇంట్రా-డేలో 367.90 పాయింట్లు దిగజారింది. కానీ ఆఖర్లలో 219.60 పాయింట్లు లేదా 0.89 శాతం పెరిగి 24,768.30 వద్ద నిలిచింది.


**ఇదీ సంగతి..**

ఉదయం ఆరంభం నుంచే మెటల్, సర్వీసెస్, కమోడిటీస్, ఇండస్ట్రియల్స్ రంగాల షేర్లలో మదుపరులు లాభాల స్వీకరణకు దిగారు. టాటా స్టీల్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్ స్టాక్స్‌ల్లో పెద్ద ఎత్తున సెల్లింగ్ ప్రెషర్ నమోదైంది. దీంతో సూచీలు ఒక్కసారిగా భారీ నష్టాల్లోకి జారుకున్నాయి. అక్టోబర్‌లో పారిశ్రామికోత్పత్తి (ఐఐపీ) వృద్ధిరేటు 3.5 శాతానికి మందగించడం ఇన్వెస్టర్లను ఒకింత ఆందోళనకు గురిచేసింది. అయితే ద్రవ్యోల్బణం గతంతో పోల్చితే శాంతించడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. ఆహారోత్పత్తుల ధరలు తగ్గుముఖం పట్టడంతో నవంబర్‌లో వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) ఆధారిత రిటైల్ ద్రవ్యోల్బణం 5.48 శాతంగా నమోదైంది. ముఖ్యంగా రాబోయే ద్రవ్యసమీక్షల్లో ఆర్బీఐ వడ్డీరేట్లను తగ్గించడానికున్న అవకాశాలను ఇది సజీవం చేసింది. అక్టోబర్‌లో ద్రవ్యోల్బణం 6.21 శాతంగా ఉన్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఎఫ్ఎంసీజీ షేర్లు ఆకట్టుకున్నాయి. టెలికం, టెక్నాలజీ, బ్యాంకింగ్, ఐటీ షేర్లూ లాభపడ్డాయి.

**అంతర్జాతీయంగా..**

ఆసియా మార్కెట్లలో జపాన్, చైనా, హాంకాంగ్ సూచీలు నష్టపోయాయి. దక్షిణ కొరియా మార్కెట్ మాత్రం లాభపడింది. బ్రెంట్ ముడి చమురు ధర బ్యారెల్ 0.54 శాతం ఎగిసి 73.77 డాలర్లు పలికింది. ఇక భారతీయ మార్కెట్ల నుంచి విదేశీ సంస్థాగత మదుపరులు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకుంటూనే ఉన్నారు. గురువారం మరో రూ.3,560.01 కోట్ల పెట్టుబడుల్ని ఉపసంహరించుకున్నారు.

## మహిళల కోసం బ్యాంక్ ఆఫ్ బరోడా స్పెషల్ క్రెడిట్ కార్డు తియారాతో ఆకర్షణీయ ఆఫర్లు ఇవీ డిటెయిల్స్




బ్యాంకు ఆఫ్ బరోడా అనుబంధ బీవోబీ కార్డు లిమిటెడ్.. మహిళల కోసం ప్రత్యేకంగా తియారా క్రెడిట్ కార్డు ఆవిష్కరించింది. ఈ క్రెడిట్ కార్డుతో ట్రావెల్, డైనింగ్, లైఫ్ స్టైల్ క్యాటగిరీల్లో పలు బెనిఫిట్లతోపాటు రివార్డు పాయింట్లు లభిస్తాయి. రూపే నెట్‌వర్క్‌పై పని చేస్తుందీ క్రెడిట్ కార్డు. తియారా క్రెడిట్ కార్డు దారులకు మైంత్రా, నైకా, ఫ్లిప్ కార్ట్, లాక్మే సలోన్, అర్బన్ కంపెనీల ఓచర్లు ఉచితంగా లభిస్తాయి. వీటితోపాటు అమెజాన్ ప్రైమ్, డిస్నీ హాట్ స్టార్, గానా ప్లస్ సభ్యత్వం కూడా లభిస్తుంది. సినిమా టికెట్ల బుకింగ్ మీద డిస్కౌంట్లు అందుబాటులో ఉంటాయి. ఓచర్లు, మెంబర్ షిప్‌లు కలిపి రూ.31 వేల విలువపై బెనిఫిట్లు అందిస్తున్నట్లు బీఓబీ కార్డు లిమిటెడ్ వెల్లడించింది. జీఎస్టీతోపాటు రూ.2,499 చెల్లిస్తే ఈ కార్డు పొందొచ్చు. వార్షిక ఫీజు కూడా ఇంతే మొత్తం చెల్లించాల్సి ఉంటది. కార్డు తీసుకున్న 60 రోజుల్లో రూ.25 వేల విలువైన లావాదేవీలు జరిపితే జాయినింగ్ ఫీజు తిరిగి చెల్లిస్తారు. అలాగే ఏటా రూ.2.50 లక్షలు ఖర్చు చేస్తే వార్షిక ఫీజు కూడా రద్దు అవుతుంది.

**తియారా క్రెడిట్ కార్డుపై ఇవీ బెనిఫిట్లు..**

ట్రావెల్, డైనింగ్, ఇంటర్నేషనల్ కొనుగోళ్లపై ప్రతి రూ.100లకు 15 రివార్డు పాయింట్లు, ఇతర లావాదేవీలపై ప్రతి రూ.100లకు మూడు రివార్డు పాయింట్లు లభిస్తాయి. ప్రతి బిల్లింగ్ సైకిల్ లో రూ.500 వరకూ జరిపే యూపీఐ లావాదేవీలకే రివార్డు పాయింట్లు కేటాయిస్తారు. ప్రతి మూడు నెలల గడువులో రూ.500 విలువ గల నైకా, మైంత్రా, ఫ్లిప్‌కార్ట్ ఓచర్లు, రూ.1500 విలువ గల లాక్మే సలోన్ ఓచర్ ఉచితంగా లభిస్తుంది. ఉచితంగా అమెజాన్ ప్రైమ్, డిస్నీ ప్లస్ హాట్ స్టార్, గానా ప్లస్ వంటి ఓటీటీ వేదికల వార్షిక సబ్ స్క్రిప్షన్ లభిస్తుంది. మూడు నెలలకోసారి బుక్ మై షోలో సినిమా టికెట్ బుకింగ్ పై రూ.250 డిస్కౌంట్ అందిస్తుంది. ఏడాదిలో మూడు నెలలు స్విగ్గీ వన్ మెంబర్ షిప్ ఇస్తారు. మూడు నెలలకో రూ.250 విలువ గల బిగ్ బాస్కెట్ ఓచర్ లభిస్తుంది. వీటితోపాటు హెల్త్ ప్యాకేజీ, రూ.10 లక్షల వరకూ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ పాలసీ, దేశీయ విమాన ప్రయాణాలకు అన్ లిమిటెడ్ లాంజ్ ఫెసిలిటీ, ఫ్యుయల్ సర్ చార్జి రద్దు వంటి సదుపాయాలు కల్పించారు.

## మూడు చక్రాల బుల్లికారు ఒక్కసారి రీచార్జి చేస్తే 200 కిలోమీటర్లు పరుగులే



మన దేశంలో సామాన్య, మధ్య తరగతి కుటుంబాలే ఎక్కువగా ఉంటాయి. సాధారణంగా వీరందరూ మోటారు సైకిళ్లనే వినియోగిస్తారు. కారు కొనుగోలు చేసే స్థాయికి వీరికి ఉండదు. ఈ నేపథ్యంలో బస్సులు, రైళ్లు తదితర ప్రయాణ సాధనలపై ఆధారపడతారు. ఇక అత్యవసర సమయంలో ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవుతాయి. ఇలాంటి వారందరి కోసం తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారు అందుబాటులోకి వచ్చింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదలైన ఈ కారును ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం బాగా పెరుగుతోంది. ఈ విభాగంలో అనేక ద్విచక్ర వాహనాలు, కార్లు విడుదల అవుతున్నాయి. అయితే ఎలక్ట్రిక్ కార్ల ధరలు కొంచె అధికంగా ఉండడంతో సామాన్య, మధ్య తరగతి ప్రజలు వాటిని కొనుగోలు చేయడానికి భయపడుతున్నారు. ఈ నేపథ్యంలో ముంబైకి చెందిన స్ట్రోమ్ మోటార్స్ అనే స్టార్టప్ కంపెనీ అత్యంత తక్కువ ధరలో ఎలక్ట్రిక్ కారును విడుదల చేసింది. స్ట్రోమ్ ఆర్3 పేరుతో విడుదల చేసిన ఈ కారుకు మూడు చక్రాలు ఉంటాయి. స్ట్రోమ్ ఆర్3 ఎలక్ట్రిక్ కారు ధర రూ.4.5 లక్షలు మాత్రమే. దీన్ని ఒక్కసారి రీచార్జి చేస్తే సుమారు 200 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. దీనిలో శక్తివంతమైన ఎలక్ట్రిక్ బ్యాటరీ, అధిక సామర్థ్యం కలిగిన మోటార్లను ఏర్పాటు చేశారు. ఈ కారుకు రెండు డోర్లు ఏర్పాటు చేశారు. మూడు చక్రాలు అమర్చారు. ఆకర్షణీయమైన డిజైన్, చిన్న బానెట్, విశాలమైన ఎయిర్ డ్యామ్, ఎల్ ఈడీ లైట్లు, డ్యూయల్ టోన్, సన్ రూఫ్ ఎంతో ఆకట్టుకుంటున్నాయి. ఎలక్ట్రిక్ కారు కొలతల విషయానికి వస్తే పొడవు 2907, వెడల్పు 1405, ఎత్తు 1572, గ్రౌండ్ క్లియరెన్స్ 185 మి.మీలుగా ఉన్నాయి. కారు మొత్తం బరువు 550 కిలోలు ఉంటుంది. దీనికి 13 అంగుళాల స్టీల్ వీల్స్ అమర్చారు. స్ట్రోమ్ ఆర్ 3 కారు ఇంకా మార్కెట్ లోకి విడుదల కాలేదు. దీనికి తుదిమెరుగులు దిద్దడంలో కంపెనీ బిజీగా ఉంది. అవన్నీ పూర్తయ్యాక, పరీక్షలు జరిపి, ఎలాంటి లోటుపాట్లు లేవని నిర్ధారణ అయిన తర్వాత కారును మార్కెట్ లోకి విడుదల చేయనున్నారు. ఈ సరికొత్త ఎలక్ట్రిక్ కారుకు ప్రజల ఆదరణ బాగుంటుందని భావిస్తున్నారు. సామాన్యులకు కూడా అందుబాటు ధరలో లభించడం, మెరుగైన రేంజ్ కారణంగా అందరికీ దీనిపై ఆసక్తి నెలకొంది. అలాగే డిజైన్ కూడా చాలా అద్భుతంగా ఉంది. మూడు చక్రాలలో చాలా అందంగా తీర్చిదిద్దారు.

## భారత్‌లో ప్రవహిస్తున్న బంగారం నది జల్లెడ పట్టినకొద్దీ స్వర్ణం! ఇప్పటికీ వీడని మిస్టరీ

భారత దేశం నదులకు పుట్టినిల్లు. నదిని మన దేశంలో నదీమ తల్లిగా పూజిస్తారు. దేశవ్యాప్తంగా నదులు, వాటి ఉపనదులతో కలిపి 400కు పైగా ప్రవహిస్తున్నాయి. ఒక్కో నదికి ఒక్కో ప్రత్యేకతతో పాటు ఓ చరిత్ర కూడా ఉంది. అటువంటి ముఖ్యమైన నదులలో స్వర్ణరేఖ నది ఒకటి. దీనినే గోల్డెన్ రివర్ అని కూడా అంటారు. ఈ నది నీళ్లే కాదు, బంగారంతో ప్రవహిస్తుందని మీకు తెలుసా..? వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం. రోజూ అక్కడి ప్రజలు బంగారం కోసం వెతుకుతారు. ఆ కథేంటో ఇక్కడ తెలుసుకుందాం. గోల్డెన్ రివర్.. స్వర్ణరేఖ నది.. జార?ండ్ రాజధాని రాంచీకి సమీపంలో పుట్టి.. జార?ండ్‌లో ప్రవహిస్తుంది. ఈ నది ఇక్కడ నివసించే స్థానిక ప్రజలకు ముఖ్యమైన ఆదాయ వనరు. ఇక్కడి ప్రజలు ప్రతిరోజూ నది ఒడ్డుకు వెళ్లి నీటిని ఫిల్టర్ చేసి బంగారం సేకరించుకుంటారు. స్వర్ణ రేఖ నది మూలం జార?ండ్ రాజధాని రాంచీ నుండి 16 కి.మీ. దూరంగా ఉంది. ఈ నది జార?ండ్‌లో పుట్టి పశ్చిమ బెంగాల్, ఒడిశా మీదుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నదికి ఉన్న మరో ప్రత్యేకత ఏమిటంటే, జార?ండ్ నుండి ప్రవహించిన ఈ నది మరే ఇతర నదిలో కలవకుండా నేరుగా బంగాళాఖాతంలో కలుస్తుంది. ఈ నది మొత్తం పొడవు 474 కిలోమిటర్ల దూరం ప్రయాణించి ఒరిస్సా దగ్గర బంగాళాఖాతంలో కలుస్తుంది. వందేళ్ల తర్వాత కూడా ఈ నదిలో బంగారం ఎందుకు ప్రవహిస్తుందో శాస్త్రవేత్తలు గుర్తించలేకపోయారు. ఈ నదిలోని బంగారం ఎక్కడి నుండి వస్తుందనేది మిస్టరీగానే మిగిలిందని చెబుతున్నారు. ఈ నది రాళ్లల్లోంచి ప్రవహిస్తుందని, అందుకే బంగారు రేణువులు అందులోకి వస్తాయని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. అయితే, దీనిపై ఇంకా ఎలాంటి ధృవీకరణ లేదు.



## టాటా కార్లు కొనడానికి నెల మాత్రమే సమయం వచ్చే నెల నుంచి భారీగా ధరల బాదుడు




టాటా మోటార్స్ ఇటీవల తన కంపెనీ కార్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ ధరల పెంపు జనవరి 2025 నుంచి అమల్లోకి వస్తాయి. టాటా కంపెనీకు సంబంధించిన ఎస్‌యూవీలు, ఎలక్ట్రిక్ వాహనాలు, ఇతర మోడళ్లకు వర్తిస్తుంది. వేరియంట్, మోడల్ ఆధారంగా 3 శాతం వరకు పెరుగుతుంది. పెరుగుతున్న ఇన్‌పుట్ ఖర్చులు, ద్రవ్యోల్బణం కారణంగా ధరలను పెంపును ప్రకటిస్తున్నట్లు టాటా కంపెనీ ప్రతినిధులు చెబుతున్నారు. టాటా నిర్ణయంతో త్వరలోనే మారుతి సుజుకి, హ్యుందాయ్, మహీంద్రా మరిన్ని వంటి కంపెనీలు త్వరలోనే ధరలు పెంచే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. టాటా కంపెనీకు సంబంధించి నెక్సాన్ ఈవీ, పంచ్ ఈవీ, కర్వ్ ఈవీ, టియాగో ఈవీ వంటి ప్రముఖ మోడల్స్ ధరలు పెరిగే అవకాశం ఉంది. దీంతో ఈవీ ప్రియులు వీలైనంత త్వరగా కార్లను కొనుగోలు చేసుకోవాలని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు. ఈవీలకు పెరుగుతున్న డిమాండ్ వల్ల పెరిగిన ఉత్పత్తి వ్యయం కారణంగా టాటా ఈవీ కార్ల ధరల పెంపును నిర్ణయం తీసుకుందని వివరిస్తున్నారు. టాటా మోటార్స్ నవంబర్ 2024లో కార్ల డెలివరీలో స్వల్ప వృద్ధిని నమోదు చేసింది. నవంబర్ 2024లో ఈ కంపెనీ 74,753 యూనిట్లను డెలివరీ చేసింది. గతేడాది నవంబర్‌లో 74,172 యూనిట్లను విక్రయించింది. నవంబర్ 2023లో 46,143 యూనిట్ల నుంచి ఈవీలతో సహా ప్యాసింజర్ వాహన విక్రయాలు 2% పెరుగుదలను నమోదు చేశాయి. అంటే దాదాపు మొత్తం 47,117 యూనిట్లు పెరిగాయి. నవంబర్ 2024లో 47,063 యూనిట్లు అమ్ముడయ్యాయి. గత సంవత్సరం అయితే 46,068 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఇతర తయారీదారులు కూడా ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు, పెరుగుతున్న వ్యయాల కారణంగా టాటా మోటార్స్ ధరల పెంపు నిర్ణయం తీసుకుంది. మారుతి సుజుకి కంపెనీ కూడా ఇటీవల 4 శాతం వరకు పెంచుతున్నట్లు ప్రకటించింది. హ్యుందాయ్ ధరలను రూ. 25,000 వరకు పెంచాలని యోచిస్తోంది.



# కొత్త లుక్‌తో కిక్ ఇచ్చింది

**మిల్కీ బ్యూటీ తమన్నా సౌత్ ఇండియన్ సినిమాలకు కాస్త దూరం జరిగినట్లు అనిపిస్తున్నా ఆమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా ఎప్పుడూ తెలుగు సినిమాల్లో నటిస్తున్నట్లుగానే అనిపిస్తూ ఉంటుంది.**

మిల్కీ బ్యూటీ తమన్నా సౌత్ ఇండియన్ సినిమాలకు కాస్త దూరం జరిగినట్లు అనిపిస్తున్నా ఆమె రెగ్యులర్‌గా షేర్ చేసే ఫోటోలు, వీడియోల కారణంగా ఎప్పుడూ తెలుగు సినిమాల్లో నటిస్తున్నట్లుగానే అనిపిస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె షేర్ చేసే ఫోటోలు, ఆ ఫోటోలను ఆమె ఫ్యాన్స్ షేర్ చేయడం వంటి కారణాల వల్ల ఎప్పుడూ వార్తల్లో ఉంటుంది. అందుకే తెలుగులో ఆమె సినిమా వచ్చి చాలా రోజులు అయినా కూడా ఆ ఫీలింగ్ అనేది లేదు. అయితే అందమైన ఆమె ఫోటోలను చూసిన సమయంలో మాత్రం స్టార్ హీరోలకు జోడీగా నటించే అవకాశాలు రాకపోవడం బాధను కలిగిస్తుంది అంటూ కొందరు ఫ్యాన్స్ సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తూ ఉంటారు.





సీనియర్ హీరోలతో కాకుండా యంగ్ స్టార్ హీరోలతోనూ ఆమె సినిమాలు చేయగల సత్తా ఉన్న నటి, అందం ఉన్న బ్యూటీ అనడంలో సందేహం లేదు. మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట జీరో సైజ్ అందంతో మిల్కీ బ్యూటీ తమన్నా ఆ మధ్య ప్రేమ, పెళ్లి అంటూ వార్తలు తెగ వచ్చాయి. కానీ కొన్ని కారణాల వల్ల తమన్నా బ్రేకప్ అయింది. అంతే కాకుండా ఆ బాధ నుంచి బయటకు వచ్చేందుకు తమన్నా ఎక్కువ సినిమాలు, సిరీస్‌లు చేసేందుకు ఆసక్తిగా ఉందంటూ పుకార్లు వచ్చాయి. తమన్నా ఎప్పుడూ ప్రేమ వ్యవహారం గురించి, బ్రేకప్ గురించి మాట్లాడలేదు. కానీ ఆమె ఎప్పటికప్పుడు తన యొక్క పద్దతిని మార్చుకుంటూనే వచ్చింది. ఆ మధ్య తమన్నా కాస్త బరువు పెరిగింది అనే విషయం అందరికీ తెలిసిందే. ఆమె ఫ్యాన్స్‌లో కొందరు ఆ విషయంలో తమన్నా తీరుపై అసహనం వ్యక్తం చేశారు. ఇప్పుడు మిల్కీ బ్యూటీ ఫ్యాన్స్ కోరుకున్నట్లు జీరో సైజ్ కి వచ్చింది. గతంతో పోల్చితే రెట్టింపు అందంగా తమన్నా కనిపిస్తుంది అంటూ అభిమానులు ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న సమయంలో తెగ సోషల్ మీడియాలో కామెంట్స్ చేయడం తెలిసిందే. ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? ఐటెం సాంగ్స్‌తో అదరగొడుతున్న తమన్నా ఇప్పుడు తమన్నా తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. ఈసారి స్టైలిష్ డిజైనర్ ఔట్ ఫిట్‌ను ధరించి, లూజ్ హెయిర్ స్టైల్ తో అల్ట్రా మోడ్రన్ ఫోజ్‌లు ఇవ్వడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించింది. ఇది నిజంగానే తమన్నా ఫోటో షూట్ అయ్యి ఉంటుందా లేదంటే ఏఐ ద్వారా క్రియేట్ చేసి ఉంటారా అంటూ కొందరు అనుమానించేంతగా తమన్నా ఇందులో అందంగా కనిపిస్తుంది. ఈ మధ్య కాలంలో వెండి తెరపై ఈమె ఐటెం సాంగ్స్ చేస్తూ చాలా అందంగా కనిపించింది. ఇప్పుడు ఈ ఫోటోల్లో అంతకు మించిన అందం ఉంది అంటూ తమన్నాను అభిమానులతో పాటు అంతా కూడా ఆకాశానికి ఎత్తుతున్నారు. సాధారణంగా హీరోయిన్స్ ఒక వయసు వచ్చిన తర్వాత అందం తగ్గుతారు. కానీ తమన్నా విషయంలో అది రివర్స్ అయినట్లుగా ఉంది. తమన్నా అందం ఖచ్చితంగా చాలా పెరిగిందని కామెంట్స్ వస్తున్నాయి మరో రిటైర్మెంట్ నటిని తెస్తున్నాడా? బాలీవుడ్‌లో వరుసగా నాలుగు సినిమాలు టాప్ లెస్, క్లీ వేజ్ షో చేస్తూ మిల్కీ బ్యూటీ తమన్నా షేర్ చేసిన ఈ ఫోటోలు చాలా స్పెషల్ అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. తమన్నా బరువు తగ్గడంతో పాటు, గతంలో మాదిరిగా చాలా అట్రాక్టివ్ మేకోవర్ తో కనిపిస్తోంది అంటూ అంతా కామెంట్స్ చేస్తున్నారు. ఆకట్టుకునే లుక్ లో మిల్కీ బ్యూటీ తమన్నా షేర్ చేసిన ఈ ఫోటోలను చాలా మంది షేర్ చేస్తున్నారు. తమన్నా షేర్ చేసిన కొన్ని గంటల్లోనే లక్షకు పైగా లైక్స్ వచ్చాయి. అంతే కాకుండా వేలాది మంది ఈ ఫోటోలను షేర్ చేయడం ద్వారా వైరల్ చేశారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో వరుసగా నాలుగు సినిమాలు చేస్తున్న తమన్నా త్వరలోనే తెలుగులోనూ ఒక సినిమాను చేసే అవకాశాలు ఉన్నాయి. లేడీ ఓరియంటెడ్ కథలు వరుసగా వస్తున్నప్పటికీ మంచి కథ కోసం తమన్నా వెయిట్ చేస్తున్నట్లు ఆమె సన్నిహితులు చెబుతున్నారు.

# బాలీవుడ్ కు వెళ్లడానికి కారణమదే!

**కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్లు కీర్తి ఇప్పటికే చెప్పారు.**



కీర్తి సురేష్.. సౌత్ స్టార్ హీరోయిన్ గా వరుస పెట్టి సినిమాలు చేసిన అమ్మడు ఓ వైపు హీరోయిన్ గా కమర్షియల్ మూవీస్ చేస్తూనే మరోవైపు ఫీమేల్ సెంట్రిక్ సినిమాలతో కూడా ఆడియన్స్ ను మెప్పిస్తూ వస్తున్నారు. కెరీర్ పీక్స్ లో ఉన్నప్పుడే తన చిన్నప్పటి ఫ్రెండ్ ఆంటోనీని పెళ్లి చేసుకున్నారు కీర్తి. పెళ్లి తర్వాత కూడా సినిమాల్లో కంటిన్యూ చేయనున్నట్టు కీర్తి ఇప్పటికే చెప్పారు. పెళ్లి తర్వాత స్లో అయిన కీర్తి బండి మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట అయితే కీర్తి చెప్పడమైతే చెప్పారు కానీ పెళ్లి తర్వాత అమ్మడు కొత్త సినిమా సైన్ చేయడానికి చాలానే టైమ్ తీసుకున్నారు. కీర్తి ఆల్రెడీ పెళ్లికి ముందు కమిట్ అయిన సినిమాలు రిలీజ్ అవుతున్నాయి తప్పించి ఇంతకుముందులా వరుస పెట్టి సినిమాలనైతే లైన్ లో పెట్టడం లేదు. రీసెంట్ గా మిస్కిన్ తో కలిసి చేయబోయే సినిమాను తప్పించి మరో సినిమాను అనౌన్స్ చేయలేదు కీర్తి. ఇంకా చాలా జర్నీ చేయాలి దీంతో కీర్తి కెరీర్ లో స్పీడు తగ్గించారా లేక పెళ్లి తర్వాత అమ్మడికి అవకాశాలు రావడం లేదా అనుమానాలు అందరిలోనూ ఎక్కువయ్యాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ ఇంటర్వ్యూలో తన సినిమాల గురించి, నెక్స్ట్ చేయబోయే మూవీస్ గురించి మాట్లాడారు కీర్తి సురేష్. ఇండస్ట్రీలో తాను ఇంకా చాలా జర్నీ చేయాల్సి ఉందని, అందుకే తొందరపడి సినిమాలు చేయడం లేదని తెలిపారు. ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? కొత్త జర్నీని ఆస్వాదిస్తున్నా ఓ వైపు గ్లామర్ రోల్స్ చేస్తూనే మరోవైపు నటనా ప్రాధాన్యమున్న సినిమాలు చేసేలా కెరీర్ ను ప్లాన్ చేసుకుంటున్నానని, బాలీవుడ్ లో చేసిన బేబీ జాన్ తన కెరీర్లోనే కొత్త ఛాప్టర్ అని, తనను ఛాలెంజ్ చేసే క్యారెక్టర్లు, కొత్త కథల కోసం మాత్రమే తాను బాలీవుడ్ కు వెళ్లానని, అక్కడ వర్క్, కల్చర్ చాలా కొత్తగా ఉన్నాయని, అవన్నీ తెలుసుకుంటూ కెరీర్లో కొత్త విషయాలను నేర్చుకుంటున్నానని, ఈ జర్నీని చాలా ఎంజాయ్ చేస్తున్నా అని కీర్తి పేర్కొన్నారు.

# మూడు నెలలిస్తే ప్రభాస్ తో ముగింపే!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఫౌజీ', 'రాజాసాబ్' చిత్రాల షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే.

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ 'ఫౌజీ', 'రాజాసాబ్' చిత్రాల షూటింగ్ లో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. రెండు సినిమాలకు ఏక కాలంలో డేట్లు కేటాయించి ముగిస్తున్నాడు. 'రాజాసాబ్' మరో నెల రోజుల్లో చిత్రీకరణ పూర్తి కానుంది. అటుపై ఆ సినిమాకు సంబంధించి ప్రభాస్ పెద్దగా స్ట్రెయిన్ అవ్వాల్సిన పనిలేదు. అనంతరం 'స్పిరిట్' కూడా మొదలు పెట్టాలని ప్లాన్ చేసుకుంటున్నాడు. ఇప్పటికే డేట్లు కూడా కేటాయించారు. ఇది మొదలయ్యే లోపు షూటింగ్ కూడా ఓ కొలిక్కి వస్తుంది. అనంతరం కూడా మొదలు పెట్టాలని డార్లింగ్ ప్లాన్ చేసుకుంటున్నాడు. మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట యంగ్ డైరెక్టర్ సిద్దంగా: మరి యంగ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మకి ప్రభాస్ ఇచ్చిన మాట సంగతేంటి? అంటే స్పిరిట్ మధ్యలో ప్రశాంత్ వర్మ దూరేలా కనిపిస్తున్నాడు. ఈప్రాజెక్ట్ ను కన్నడ నిర్మాణ సంస్థ హోంబలే ప్రొడక్షన్స్ భారీ బడ్జెట్తో నిర్మించడానికి రెడీ అవుతుంది. దీనిలో భాగంగా ఇప్పటికే ప్రశాంత్ వర్మ ప్రీ విజువలైజేషన్ పనులు పూర్తి చేసాడు. సినిమాలో వచ్చే ప్రతీ షాట్ ని డిజైన్ చేసి రెడీగా పెట్టుకున్నాడు. ప్రభాస్ ఎప్పుడు వస్తే అప్పుడు పట్టాలెక్కిం చాలని ఎదురు చూస్తున్నాడు. షూటింగ్ కి సంబంధించి ప్రభాస్ నుంచి కూడా ఎక్కువగా డేట్లు అవసరం లేనట్లే కనిపిస్తుంది. %ూశ్రీంశీ =ఞుం% - ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? అదే జరిగితే ఒప్పందం రద్దు: కేవలం మూడు నెలలు ఇస్తే షూట్ పూర్తి చేసే ప్రణాళిక తన వద్ద సిద్దంగా ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో %-%స్పిరిట్%-% తో పాటు తన సినిమాను కూడా పట్టాలెక్కించాలనే ప్రపోజల్ ని డార్లింగ్ వద్దకు తీసుకెళ్లినట్లు సన్నిహిత వర్గాల నుంచి తెలిసింది. ప్రభాస్ ఒకే చేస్తే గనుక వచ్చే ఏడాదే మొదలు పెట్టే అవకాశం ఉంటుంది. కానీ అందుకు ఛాన్సెస్ చాలా తక్కువగానే ఉన్నాయి. ఎందుకంటే %-%స్పిరిట్%-% మొదలైన నాటి నుంచి మరో సినిమా షూటింగ్ చేయకూడదు అన్నది సందీప్ రెడ్డి వంగా కండీషన్. ఆ ప్రకారమే ఇద్దరి మధ్య ఒప్పందం జరిగింది. %ూశ్రీంశీ =ఞుం% - మరో రిటైర్మెంట్ నటిని తెస్తున్నాడా? రాజీపడే టైపు కాదు: మళ్లీ ఇప్పుడా బాండ్ ని ప్రభాస్ బ్రేక్ చేస్తే కథ మరోలా ఉంటుంది. సందీప్ రెడ్డి ఎంత మాత్రం రాజీ పడే టైపు కాదు. అర్జున్ రెడ్డి, యానిమల్ సినిమాలతోనే తానేంటో పాన్ ఇండియాకి చూపించాడు. స్టార్ హీరోలే అతడితో సినిమాలు చేయడానికి క్యూలో ఉన్నారు. స్పిరిట్ స్టోరీ సహా అన్ని పనులు పూర్తి చేసుకుని ప్రభాస్ కోసమే కొన్ని నెలలుగా ఎదురు చూస్తున్నాడు. మధ్యలో మరో సినిమా చేసే అవకాశం ఉన్నా? డిస్టర్బ్ కాకుడదని ఇంకొన్ని నెలలైనా ఎదురు చూసేలా ఉన్నాడు. అలాంటి డైరెక్టర్ మధ్యలోకి ప్రశాంత్ వర్మ వస్తానంటే? ఊరుకుంటాడా!



# మార్పు మొదలు... నిర్మాతలకు పెద్ద ఊరట

**సినిమా ఇండస్ట్రీలో అత్యంత కీలకమైన వారు నిర్మాతలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. నిర్మాత అనేవాడు లేకుంటే ఖచ్చితంగా ఇండస్ట్రీ అనేదే ఉండదు.**

సినిమా ఇండస్ట్రీలో అత్యంత కీలకమైన వారు నిర్మాతలు అనడంలో ఎలాంటి సందేహం లేదు. నిర్మాత అనేవాడు లేకుంటే ఖచ్చితంగా ఇండస్ట్రీ అనేదే ఉండదు. హీరోలు ఒకరు కాకుంటే మరొకరు ఉంటారు. కానీ నిర్మాత మాత్రం కచ్చితంగా ఉండాలి. దర్శకుల కంటే ముఖ్యంగా నిర్మాతలకు ప్రధాన స్థానం ఇండస్ట్రీలో ఇవ్వాలి. కానీ ఇండస్ట్రీలో నిర్మాతకు సముచిత న్యాయం, గౌరవం దక్కడం లేదు. నిర్మాతలు కేవలం డబ్బు ఇచ్చే మిషన్ మాదిరిగా మారి పోయాడు. పైగా ఎవరికి ఎంత కావాలంటే అంత తీసుకోవడం మామూలు అయింది. ముఖ్యంగా హీరోలు, దర్శకులు తమ పారితోషికం కాకుండా తమ పరివారం అంటే డ్రైవర్, వంట వాడు, మేకప్ ఆర్టిస్ట్, మేనేజర్, హెల్పర్స్, బాడీ గార్డ్స్ ఇలా ఎంతో మందికి నిర్మాత చేత డబ్బులు ఇప్పిస్తున్నారు. హీరోలు తమ వ్యక్తిగత సిబ్బందికి నిర్మాతతో జీతం ఇప్పించడంపై ఇప్పుడు వ్యతిరేకత వచ్చింది. ప్రపంచ సినీ ఇండస్ట్రీలో ఇదో రికార్డ్.. ఆ నటికి రూ.530 కోట్లు రెమ్యూనరేషన్.. ఎక్కడ.. ఎవరికంటే? బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్.. ఇటీవల బాలీవుడ్ సూపర్ స్టార్ అమీర్ ఖాన్ ఒక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ... స్టార్ హీరోలకు నిర్మాతలు పారితోషికం ఇవ్వడం సరే కానీ, వారి స్టాఫ్ కి కూడా జీతం ఇవ్వాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించాడు. హీరోలు వారి స్టార్‌డం అనుసారంగా పారితోషికం అందుకోవచ్చు. కానీ వారి స్టాఫ్ కి ఎందుకు జీతాలు నిర్మాత ఇవ్వాలంటూ ప్రశ్నించడంతో ఇండస్ట్రీ మొత్తం చర్చనీయాంశం అయింది. స్టార్ల ఆధిపత్యం కొనసాగడం మంచిదే, వారి వల్లే సినిమాలకు ప్రేక్షకులు వస్తున్నారు. అంత మాత్రాన వారు ఏం చెబితే అదే అన్నట్లుగా సాగాల్సిన అవసరం లేదు అన్నట్లుగా అమీర్ ఖాన్ తన ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు. ఈ విషయం గురించి ప్రముఖంగా చర్చ జరుగుతోంది. కేవలం బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్ సినిమా ఇండస్ట్రీలోనూ ఇది జరుగుతుంది. కనుక మార్పు అంతటా రావాలని డిమాండ్ చేస్తున్నారు. %ూశ్రీంశీ =ఞుం% - మరో రిటైర్మెంట్ నటిని తెస్తున్నాడా? హర్ష వర్ధన్ రాణే సోషల్ మీడియాలో.. అమీర్ ఖాన్ వ్యాఖ్యలను ఆదర్శంగా తీసుకుని, ఇండస్ట్రీలో మార్పు అవసరం అని భావించి నటుడు హర్షవర్ధన్ రాణే స్పందించాడు. తన స్టాఫ్ ఖర్చులను తానే భరిస్తాను అంటూ ముందుకు వచ్చి మరీ ప్రకటించాడు. హీరోల, హీరోయిన్స్ స్టాఫ్ ఖర్చులను తగ్గించడం కాకుండా మొత్తం లేకుండా చూడటం వల్ల నిర్మాత ఖచ్చితంగా పెద్ద రిలాక్స్ ఫీల్ అవుతాడు అని ఆయన కూడా అభిప్రాయం వ్యక్తం చేశాడు. సోషల్ మీడియా ద్వారా హర్ష వర్ధన్ రాణే ఈ విషయాన్ని గురించి ప్రకటించాడు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ విషయమై లోతుగా చర్చ జరుగుతున్న సమయంలో ఈయన నుంచి వచ్చిన ప్రకటన అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. హర్ష వర్ధన్ రాణే నిర్ణయాన్ని చాలా మంది సమర్థిస్తున్నారు. ఇండస్ట్రీలో స్టార్స్ అంతా కూడా ముందు ముందు ఇదే నిర్ణయాన్ని తీసుకోవాలని సగటు సినీ ప్రేమికుడు కోరుకుంటున్నాడు. %ూశ్రీంశీ =ఞుం% - మూడు నెలలిస్తే ప్రభాస్ తో ముగింపే! సినిమా నిర్మాతలకు పెద్ద ఊరట సినిమాకు ఏది అవసరం అవుతుందో అది మాత్రమే నిర్మాత ఖర్చు చేయాలి. అలా చేసినప్పుడు మాత్రమే సినిమా బతుకుతుంది, నిర్మాత బతుకుతాడు. అనవసర ఖర్చులను నిర్మాత భరించడం ద్వారా బడ్జెట్ దాదాపుగా 25 శాతం ఎక్కువ అవుతుంది. తద్వారా సినిమా విఫలం అయితే నిర్మాత చాలా పెద్ద నష్టం చవిచూడాల్సి వస్తుంది. అందుకే స్టార్స్ డ్రైవర్స్, పర్సనల్ అసిస్టెంట్స్ జీతాలను నిర్మాతలు భరించకూడదు అంటూ ఇండస్ట్రీలో చాలా కాలం నుంచి చర్చ జరుగుతోంది. ఇప్పుడు అమీర్ ఖాన్ ఈ పాయింట్ లేవనెత్తడంతో చర్చనీయాంశం అవుతుంది. దేశం మొత్తం ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. కనుక నిర్మాతలు అన్ని చోట్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రతి ఏడాది కొత్త నిర్మాతలు వస్తుంటే, పాత నిర్మాతలు కనుమరుగు అవుతున్నారు. వారు ఆర్థికంగా చితికి పోవడం వల్లే కనుమరుగు అవుతున్నారు. ఇలాంటి చిన్న నిర్ణయాలు తీసుకోవడం ద్వారా నిర్మాతలకు పెద్ద ఊరట లభిస్తుంది అనేది విశ్లేషకుల మాట.




# కన్ఫమ్.. ప్యారడైజ్ వాయిదా!

**ఈ ఏడాది మార్చి చివరి వారానికి టాలీవుడ్ నుంచి రెండు క్రేజీ మూవీస్ బాక్సాఫీస్ పోరుకు సిద్ధమైన సంగతి తెలిసిందే.**

ప్యారడైజ్ వాయిదా!ఈ ఏడాది మార్చి చివరి వారానికి టాలీవుడ్ నుంచి రెండు క్రేజీ మూవీస్ బాక్సాఫీస్ పోరుకు సిద్ధమైన సంగతి తెలిసిందే. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మూవీ పెద్దితో పాటు నేచురల్ స్టార్ నాని సినిమా ది ప్యారడైజ్ ఆ వీకెండ్‌ను రిలీజ్ కోసం ఎంచుకున్నాయి. వీటిలో ఏదో ఒకటి రేసు నుంచి తప్పుకుంటుందనే ప్రచారం సాగినా.. రెండు చిత్ర బృందాలూ ఆ డేట్‌కే కట్టుబడి ప్రోమోలు రిలీజ్ చేస్తూ వచ్చాయి. ఈ మధ్య కూడా పెద్ది, ది ప్యారడైజ్ టీమ్స్ కొత్త పోస్టర్లు రిలీజ్ చేసి వాటి మీద విడుదల తేదీలను ప్రకటించాయి.కానీ ఇప్పుడు నాని మూవీ రేసు నుంచి తప్పుకోనున్నట్లు వెల్లడైంది. స్వయంగా నిర్మాత సుధాకర్ చెరుకూరి ఈ విషయాన్ని ధ్రువీకరించారు. ది ప్యారడైజ్ మూవీకి సంబంధించి సగమే చిత్రీకరణ పూర్తయినట్లు ఆయన వెల్లడించారు. ఇప్పటిదాకా 60 రోజుల షూట్ జరిగినట్లు ఆయన వెల్లడించారు.ఇంకా ది ప్యారడైజ్‌కు సంబంధించి 60 రోజుల చిత్రీకరణ మిగిలి ఉందని సుధాకర్ చెరుకూరి ఒక ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఆల్రెడీ జనవరిలో వారం రోజులు గడిచిపోయాయి. ఇక్కడి నుంచి 60 రోజుల చిత్రీకరణ అంటే.. మార్చి 26న సినిమాను రిలీజ్ చేయడం అసాధ్యమే. ఐతే ఆ డేట్ నుంచి వాయిదా పడడం పక్కా అయినప్పటికీ.. వేసవి సీజన్‌ను మాత్రం వదిలపెట్టబోమని సుధాకర్ సంకేతాలు ఇచ్చారు. సమ్మర్లోనే మంచి డేట్ చూసి ఈ సినిమాను రిలీజ్ చేస్తామన్నారు. మొత్తానికి చరణ్‌తో నాని బాక్సాఫీస్ పోరు ఉండదని తేలిపోయింది.ఇక రామ్ చరణ్ సినిమా అయినా చెప్పిన డేట్‌కు వస్తుందా రాదా అన్నదే తేలాల్సి ఉంది. తాజాగా ఏఆర్ రెహమాన్ పుట్టిన రోజు సందర్భంగా విషెస్ చెబుతూ రిలీజ్ చేసిన పోస్టర్లో మార్చి 27నే పెద్ది వస్తుందని మేకర్స్ కన్ఫమ్ చేశారు. ఐతే పాన్ ఇండియా స్థాయిలో భారీగా రిలీజ్ చేయాల్సిన సినిమాకు ఈ నెలాఖరులోపు షూట్ పూర్తి చేస్తేనే ఆ డేట్‌ను అందుకోవడం సాధ్యమవుతుంది. లేదంటే పోస్ట్ ప్రొడక్షన్, ప్రమోషన్లు పూర్తి చేసి మార్చి నెలాఖర్లో రిలీజ్ చేయడం కష్టమవుతుంది.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559